
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police
station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 280 విశాఖపట్నం, 24 ఆగస్టు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## గణనీయంగా వైకాపా ప్రభుత్వ ప్రగతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గడచిన నాలుగేళ్లలో వైఎస్ జగన్మోహన రెడ్డి ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధించిందని ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ కన్వీనర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఎంపిక చేసిన కొందరు పాత్రికేయులతో ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించిన సుబ్బారెడ్డి మొట్టమొదటిసారిగా తమ పార్టీ ప్రభుత్వం పనితీరుపై పాత్రికేయుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. పైప్యాక్ టీమ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రభుత్వం సాధించిన ప్రగతి పలు అంశాలలో ఏ విధంగా ఉందో సుబ్బారెడ్డి వివరించారు. గడచిన నాలుగేళ్లలోను పారిశ్రామికాభివృద్ధి అత్యధికంగా ఉందని అనేక మందికి ఉద్యోగావకాశాలు లభించాయని

(మిగతా 2లో)

## చంద్రుడిని ముద్దాడిన విక్రమ్ ల్యాండర్

## చంద్రుని పై జెండా పాతిన భారత్

### దక్షిణ ధ్రువంపై తొలి అడుగు మనదే!



చంద్రయాన్-3 ల్యాండింగ్ విజయవంతమైంది. సాఫ్ట్ ల్యాండింగ్ బుధవారం ప్రక్రియ ముగిసింది. దీంతో చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ చరిత్రపుటల్లోకి ఎక్కింది. చంద్రుడిపై కాలు మోపిన నాలుగో దేశం భారత్. సరిగ్గా సాయంత్రం గం.6.04 నిమిషాలకు విక్రమ్ ల్యాండర్ చంద్రుడిని ముద్దాడింది. శాస్త్రవేత్తలను ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు.

ల్యాండింగ్ ప్రక్రియ సాయంత్రం గం.5.44 నిమిషాలకు ప్రారంభమైంది. రోవర్ చంద్రుడిపై రెండు వారాలపాటు పరిశోధనలు చేయనుంది. మట్టిలో గడ్డకట్టిన మంచు అణువులపై పరిశోధన చేయనుంది. ప్రధాని మోదీ జోహన్నెస్‌బర్గ్ నుండి వర్చువల్‌గా చంద్రయాన్-3 ప్రయోగాన్ని వీక్షించారు.

ఇండియా, మీతో పాటు నేనూ నా గమ్యస్థానాన్ని చేరుకున్నానంటూ చంద్రయాన్-3 పేర్కొన్నట్లు ఇస్రో సామాజిక అనుసంధాన వేదిక ట్విట్టర్ (ఎక్స్)లో షేర్ చేసింది.

## ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు డాక్టర్ సీఆర్ రావు కన్నుమూత..!



**వాషింగ్టన్:** భారత్‌కు చెందిన ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త కల్యంపూడి రాధా కృష్ణారావు (సీఆర్ రావు) 102 ఏళ్ల వయసులో కన్నుమూశారు. సీఆర్ రావు ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన గణిత శాస్త్రజ్ఞుడు. అమెరికాలో ఉంటోన్న ఆయన అనారోగ్యంతో బుధవారం తుదిశ్వాస విడిచారు. గణిత శాస్త్రంలో స్టాటిస్టిక్స్ రంగంలో ఆయన అందించిన సేవలకు గానూ ఎన్నో అత్యున్నత పురస్కారాలు ఆయన అందుకున్నారు. ఆయన సేవలకుగానూ 1968లో పద్మభూషణ్, 2001లో పద్మవిభూషణ్, ఎన్ఎస్ భట్నాగర్ పురస్కారంతో భారత ప్రభుత్వం సత్కరించింది. 2002లో అప్పటి అమెరికా ప్రెసిడెంట్ జార్జి బుష్ చేతుల మీదుగా ఆ దేశ అత్యున్నత పురస్కారంగా భావించే నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ అవార్డు అందుకున్నారు. ఇక స్టాటిస్టిక్స్‌లో నోబెల్ బహుమతితో సమానమైన ఇంటర్నేషనల్ ప్రైజ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అవార్డు ఈ ఏడాదే ఆయన అందుకున్నారు.1945లో కోల్‌కతా మేథమేటికల్ సొసైటీలో ప్రచురితమైన సీఆర్ రావు పరిశోధన పత్రానికి గానూ ఈ అవార్డు దక్కింది. గణిత రంగంలో ఆయన చేసిన కృషి ఇప్పటికీ సైన్స్‌పై పలు విధాలుగా ప్రభావం చూపుతోందని ఇంటర్నేషనల్ ప్రైజ్ ఇన్ స్టాటిస్టిక్స్ ఫౌండేషన్ తెలిపింది.

(మిగతా 2లో)

## వైష్ణో దేవి దర్శనానికి వెళ్లే భక్తులకు గొప్ప శుభవార్త



ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు మాత వైష్ణో దేవిని దర్శించుకోవడానికి కత్రాకు వస్తారు. మీరు కూడా మాత వైష్ణో దేవి ఆలయాన్ని సందర్శించాలని ప్లాన్ చేస్తున్నట్టయితే.. IRCTC మీ కోసం అద్భుతమైన టూర్ ప్యాకేజీని తీసుకొచ్చింది. ఈ ప్యాకేజీ కింద మీరు మాత వైష్ణో దేవిని సందర్శించే అవకాశాన్ని పొందుతున్నారు. ఈ ఆలయానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ కొండలలోని ఒక గుహలో మాతా వైష్ణో దేవి మూడు స్వీయ-శైలి విగ్రహాలు ఉన్నాయి. ఈ

(మిగతా 2లో)

## మీ ఆధార్ బయోమెట్రిక్ భద్రమేనా.?




**అమరావతి:** మీ ఆధార్ బయోమెట్రిక్ భద్రమేనా, ఆధార్ సేఫేనా అంటే ఇలాంటి ప్రశ్నలకు ప్రస్తుతం గ్యారెంటీ లేదనే అనిపిస్తుంది. లీక్ అవుతున్న ఆధార్ డేటాతో జరిగే మోసాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి..లీక్ అవుతున్న ఆధార్ డేటాతో కేటుగాళ్ళు రెచ్చిపోతున్నారు. ఆధార్ బయోమెట్రిక్ టార్గెట్ గానే బ్యాంకు ఖాతాలు కాళీ చేస్తున్నారు.

ఏపీ వ్యాప్తంగా గత కొద్దీ కాలంగా AEPS మోసాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఖాతాదారుల ప్రేమేయం లేకుండానే బ్యాంకుల్లో సొమ్ము లూఠీ అవుతుంది. మొన్నటి వరకు ఓటీపీ చెప్తేనో, ఫోన్ కి ఏదైనా మెస్సేజ్ రావటం,అనుకోకుండా ఎవో లింక్స్ క్లిక్ చేసి సైబర్ నేరగాళ్ల వలలో పడటం లాంటివి ఇప్పటి వరకు జరిగిన మోసాలు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. ఎలాంటి ఓటీపీ చెప్పనవసరం లేదు ఏ లింక్ క్లిక్ చేయనవసరం లేదు అసలు ఖాతాదారుల ప్రేమయమే లేకుండా వారి సొమ్ము మాయం చేసేస్తున్నారు. ఆధార్ బయోమెట్రిక్ క్లోనింగ్ తో గత మూడున్నర నెలల్లో ఒక్క విజయవాడ వ్యాప్తంగా 150 కు పైగా ఖాతాలోంచి కొన్ని లక్షల రూపాయల సొమ్మును స్వాహా చేసారు కేటుగాళ్ళు.

ఆధార్ బయోమెట్రిక్ అనే దానికి ఎంత ప్రాముఖ్యతో ఉందో ప్రత్యేకంగా చెప్పానవసరం లేదు. ఎక్కడికి వెళ్లిన ఆధార్ తప్పనిసరి. రిజిస్ట్రేషన్ ఆఫీస్ ల నుండి ఆర్టీఓ ఆఫీస్ ల వరకు ప్రభుత్వ పెన్షన్ నుండి ప్రైవేట్ అవసరాల వరకు అన్నిటికి ఆధార్ తప్పనిసరి ఆఖరికి సెల్ ఫోన్ సిమ్ తీసుకోవాలన్న ఆధార్ బయోమెట్రిక్ తప్పని సరి. ప్రభుత్వం కూడా పదే పదే ప్రతిదానికి ఆధార్ మేనిడేటరీ అని చెప్తుంది. కానీ ఇప్పుడూ ఆధార్ డేటా తోనే భారీ చోరీలు జరుగుతున్నాయి. పబ్లిక్ ఆధార్ డేటా లీక్ అవ్వటానికి పదుల సంఖ్యలో పాయింట్స్ తయారయాయ్యి. తాజాగా జరుగుతున్నా మోసాలు కూడా ఆధార్ బయోమెట్రిక్ ద్వారానే జరుగుతున్నాయి. తమ ప్రేమేయం లేకుండానే రోజు పదుల సంఖ్యలో డబ్బులు పోయిన వారు పోలీసులని ఆశ్రయిస్తున్నారు. డబ్బు పోయిన వారంతా కొద్దీ రోజుల ముందే ఎక్కడో ఒక దగ్గర బయోమెట్రిక్ వేసిన వారే అందులో కూడా ఎక్కువగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో బయోమెట్రిక్ వేసినవారే ఉన్నారు.

(మిగతా 2లో)

## జిల్లాలో గంజాయి లభ్యత, రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి : కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో గంజాయి లభించకుండా గట్టి చర్యలకు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున స్పెషల్ ఎన్ పోర్సుమెంట్ బోర్డు అధికారులకు సూచించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టరు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించి అధికారులకు సూచనలు గావించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ లభించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కాలేజీలు, స్కూళ్లలో కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు దీని వలన కలిగే దుష్పరిణామాలను తెలిపి, అవగాహన కలిగించాలన్నారు. ఆ కమిటీలలో ఈ విషయంపై శిక్షణ పొందిన ఎన్ .జి. ఓ ల ప్రతి నిధులను మెంబర్లుగా ఉంచి వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. దీని వినియోగానికి అలవాటు పడ్డ వ్యక్తులకు డి- అడిక్షన్ కేంద్రాలలో చేర్పించి, వారిని వాటి వినియోగించడం నుండి దూరం చేయడానికి కృషి చేయాలన్నారు.

జిల్లాలో గంజాయి రవాణా కాకుండా అన్ని మార్గాలలో అవసరమైన స్థాయిలో నిఘా పెంచాలన్నారు. దానికి అవసరమైన మౌళిక సదుపాయాలు కొరకు అవసయమైన నిధులను మంజూరు గావిస్తానని తెలిపారు. ఆర్.టి.సి, ప్రైవేటు, బస్సులు, ఇతర వాహనములు, పలు కొరియర్ సంస్థలు మొదలైన వాటి ద్వారా రవాణాను శతశాతం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా ఫలితం కనపడాలని అధికారులను హెచ్చరించారు. ఆయా సంస్థల ప్రతినిధులు యూనియన్ ప్రతినిధులతో సమావేశాలను నిర్వహించి వారికి స్పష్టమైన సూచనలు తెలియ చేయాలన్నారు. దీని రవాణాకు సహకరిస్తే కలిగే పరిణామాలను తెలియజేయాలన్నారు. ఆన్ లైన్ మార్కెటింగ్ ద్వారా వీటి రవాణా అరికట్టడానికి అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు.

(మిగతా 2లో)

## జిల్లాలో ధాన్యం సేకరణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ధాన్యం సేకరణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు . బుధవారం ఉదయం కలెక్టరేట్లో తన చాంబర్లో ప్యాడి ప్రొక్యుర్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం ఉత్పత్తి ఏ స్థాయిలో జరుగుతుందో అంచనా వేసి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇ-క్రాప్ బుకింగ్ మరియు ఇ-కెవైసి తప్పనిసరిగా చేయాలని సూచించారు. దీనికి సంబంధించి డైలీ రిపోర్ట్ తనకు అందజేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు మరియు ఆర్ బి కే లు ఏర్పాటు చేసి వాటిని వర్గీకరణ చేయాలని అన్నారు. క్లస్టర్ ఆర్ బి కే లలో టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు సహాయకుల నియామకం చేపట్టాలని అన్నారు. జిల్లాలో గన్ని బ్యాగులు ఏ మేరకు అవసరం అవుతాయో గుర్తించి నిల్వ చేయాలని అన్నారు . ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, కే అప్పలస్వామి, జిల్లా పౌర సరఫరాల అధికారి జి సూర్యప్రకాశరావు, డిస్టిక్ మేనేజర్ సివిల్ సప్లైస్ ఐ రాజేశ్వరి, జిల్లా రవాణా అథారిటీ ఎం బుచ్చిరాజు,జిల్లా సహకార అధికారి పి.దుర్గాప్రసాద్, అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ పి డి వి అప్పలరాజు, అసిస్టెంట్ మేనేజర్ టెక్నికల్ ఎం సృజన, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బ్లూ ఎకానమీ అభివృద్ధికి సత్వర చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సముద్ర జలాలను ఉపయోగించుకుంటూ తద్వారా వాణిజ్య వ్యాపార విస్తరణ మెరుగుపరిచే అంశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరం కృషి చేస్తున్నాయని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం విశాఖలో నోవాటెల్ హెటల్ లో గ్లోబల్ మేరీ టైం ఇండియా సమ్మిట్ 2023 సన్నాహక సమావేశం 'రోడ్ షో ' నిర్వహించిన సందర్భంగా పలువురు ప్రముఖులు బ్లూ ఎకానమీ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంతం వేలాది కిలోమీటర్లు విస్తరించి ఉన్న భారతదేశంలో రవాణా సౌకర్యాలు మెరుగు, పోర్టుల ఆధునీకరణ, పర్యాటక అభివృద్ధి, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, అభివృద్ధి, సముద్ర ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులు ఇతర అంశాలపై దృష్టి పెట్టి ఆ దిశగా గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. మంత్రితోపాటు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, పోర్ట్ చైర్మన్ అంగముత్తు, మారిటైమ్ బోర్డు చైర్మన్, డిప్యూటీ సీఈవో

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ చైర్మన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేరీ టైం విభాగం సాగరమాల ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రం నాలుగు చోట్ల సుమారు 16 వేల కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు ఓడరేవుల అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించిన కార్యకలాపాల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేక కారిడార్లను ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలో మరో ఐదు చోట్ల ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. బిజెపి రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ పోర్టు సహా అన్ని పోర్టులను అభివృద్ధి చేసే దిశలో కోస్టల్ కారిడార్లను అభివృద్ధి చేస్తుందన్నారు. విశాఖ పోర్టు అభివృద్ధి దిశగా పరుగు తీస్తూ రాబోయే రోజుల్లో సామర్థ్యాన్ని మరో వంద మిలియన్ టన్నుల సామర్థ్యాన్ని పెంచుకునే దిశలో పరుగు తీస్తుందన్నారు. దేశంలో 12 మేజర్ పోర్టు, దాదాపు 200 చిన్నపోర్టు ఉన్నాయని వీటి ద్వారా సరుకు రవాణా వేగవంత అవుతుందని చెప్పారు. అక్టోబర్ 17 నుంచి 19వ తేదీ వరకు ఢిల్లీలో జరగబోయే అంతర్జాతీయ సమ్మిట్ ను ప్రధాని ప్రారంభిస్తారని ప్రకటించారు. కార్యక్రమంలో ఏపీ మేరీ టైం బోర్డు చైర్మన్ కే వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ ప్రాంతాల్లో పోర్టులకు అనుబంధంగా స్థలాలను సేకరించి తద్వారా అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుంది

(మిగతా 2లో)

## రైల్ల మళ్లింపు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తూర్పు రైల్వేలోని హౌరా డివిజన్‌లో 3వ లైన్‌ను ప్రారంభించడం కోసం రాంపూర్ హ్యాట్ & చార్టా స్టేషన్‌ల మధ్య ప్రీ-నాన్-ఇంటర్ లాకింగ్ వర్క్‌ల కారణంగా దిగువ అందించిన వివరాల ప్రకారం క్రింది రైల్లు దారి మళ్లించబడతాయి.

రైల్ల మళ్లింపు:

1. 31/08/2023న కన్యాకుమారి నుండి బయలుదేరే రైలు నెం. 22503 కన్యాకుమారి - డిబ్రూఘర్ వివేక్ ఎక్స్‌ప్రెస్ అండుల్, హౌరా, కత్వా, బాండెల్, అజిమంగంజ్, న్యూ ఫరక్కా దారి మళ్లించబడుతుంది. అయితే ప్రయాణికుల సౌకర్యార్థం హౌరా, బద్నెల్, నబద్వీప్ ధామ్, కత్వా, అజిమ్‌గంజ్ & జంగీపూర్ రోడ్‌లో అదనపు స్టాప్‌లు అందించబడ్డాయి.
2. 27/08/2023 & 05/09/2023 న దిబ్రూఘర్ నుండి బయలుదేరే రైలు నెం 22504 దిబ్రూఘర్ - కన్యాకుమారి వివేక్ ఎక్స్‌ప్రెస్ న్యూ ఫరక్కా, అజిమంగంజ్, కత్వా, బాండెల్, హౌరా, అందుల్ దారి మళ్లించబడింది. అయితే ప్రయాణీకుల సౌకర్యార్థం జంగీపూర్ రోడ్, అజీమ్‌గంజ్, కత్వా, నబద్వీప్ ధామ్, బద్నెల్, హౌరాలో అదనపు స్టాప్‌లు.
3. రైలు నెం 12514 గౌహతి - సికింద్రాబాద్ SF ఎక్స్‌ప్రెస్ 31/08/2023న గౌహతి నుండి బయలుదేరుతుంది, మళ్లించిన మార్గంలో న్యూ ఫరక్కా, అజిమంగంజ్, కత్వా, బాండెల్, హౌరా, అందుల్ నడుస్తుంది. అయితే ప్రయాణీకుల సౌకర్యార్థం జంగీపూర్ రోడ్, అజీమ్‌గంజ్, కత్వా, నబద్వీప్ ధామ్, బద్నెల్, హౌరాలో అదనపు స్టాప్‌లు.

ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని రైల్వే శాఖ వారు అభ్యర్థించారు.

# సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులతో బంతాట ఆడుతున్న విద్యాశాఖ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉపాధ్యాయ బదిలీలు జరిగే మూడు నెలలైనా కాకుండా మళ్లీ పని సర్దుబాటు పేరుతో బంతి ఆట ఆడుతున్నారని, విద్యా వ్యవస్థను గందరగోళంలో పెట్టిన ఘనత విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ ఉదయం పార్లమెంట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు మూడు నెలల పూర్తయిన జీతాల సమస్య పరిష్కారం కాలేదని ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారు 1800 మంది ఉపాధ్యాయులకు జీతాలు అందకపోవడంతోవారి అంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నాగ జగదీష్ అన్నారు. ఇదే విషయంపై పది రోజుల క్రితం అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగిందని వారం రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని చెప్పినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదని దీనిపై పెద్ద ఎత్తున విద్యాశాఖ ఆఫీసు ను ముట్టడించడం జరుగుతుందని నాగ జగదీష్ తెలిపారు. జీవో నెంబర్ 117 వల్ల విద్యావ్యవస్థ గందరగోళానికి గురవుతుందని వెంటనే దీన్ని రద్దు చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో స్థాన చలనం చేయడం భావ్యం కాదని దీనివల్ల విద్యా ప్రమాణాలు కుంటుపడతాయని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. జీవో నెంబర్ 117 ద్వారా 3, 4,5, తరగతులనుఉన్నత పాఠశాల విలీనం చేయడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయిందని నాడు నేడుతో నిర్మించిన భవనాలు అన్నీ కూడా విద్యార్థులు లేని భవనాలుగా కనబడుతున్నాయని జగన్ రెడ్డి రివర్స్ పాలనకు నిదర్శనమని నాగ జగదీష్ అన్నారు. ఉపాధ్యాయుడు, విద్యార్థి నిష్పత్తి జీవో 117 లో పేర్కొన్న అంశాలు లోప భూయిష్టంగా ఉన్నాయని అన్నారు. జూన్ లో పదోన్నతులు, బదిలీలతో కొత్త స్కూలుకు వెళ్లిన టీచర్లకు అనేకమందికి ఇంకా జీతాలు రాలేదని ఈలోగా సర్దుబాటు పేరుతో కొంతమంది ఉపాధ్యాయులను మార్చాలని చూడడం ఇది ముమ్మాటికి ఉపాధ్యాయులను బంతితో ఆట ఆడుతున్నారని నాగ జగదీష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు ,కసింకోట మండలం మాజీ ఎంపీపీ కుంద్రపు రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

**గురువారం 24-08-2023**
**శోభకృత్ నామ సంవత్సరము**
**దక్షిణాయణం వర్షరుతువు**
**శ్రావణ మాసం**

పంచాంగం

**తిథి : శు. అష్టమి రా. 09.24**
**నక్షత్రం : అనూరాధ తె. 05.30**
**వర్జ్యం : ఉ. 09.18 ల 10.54**

## "చంద్రయాన్ 3 విజయవంతం".

అంతరిక్షంలో భారత్ సంచలనం. విజయ వంతంగా దక్షిణ ధ్రువం పై తిరంగా రెపరెపలు. చంద్రయాన్ 3 తో భారత్ కొత్త చరిత్ర సృష్టించింది.

జయహొా భారత్ సాహొా ఇస్రో. ఇది 140 కోట్ల భారతీయుల విజయం. నేడు అమెరికా, రష్యా, చైనా సరసన భారత్.

మేరా భారత్ మహాన్ హై. కొత్త చరిత్ర సృష్టించాం. అంతరీక్ష చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించాం.

దక్షిణ ధ్రువంపై అడుగు పెట్టిన తొలి దేశం భారత్.

అజదీకా అమృత్ కాలం లో ఇది తొలి విజయం.

భారత్ కు కొత్త ఆత్మ విశ్వాసం, కొత్త శక్తి.

వెయ్యమంది శాస్త్ర వేత్తల నాలుగు సంవత్సరాల నిర్విరామ కృషి ఫలితం.

దేశ ప్రజల పూజలు, హొమాలు ఫలించిన శుభ తరుణం.

చంద్రయాన్ విజయంతో తన జన్మ ధన్యమైనది అన్న మన ప్రధాని మోడీ. ఇస్రో చైర్మన్ కి వారి బృందం కి అభినందనలు తెలిపిన మోడీ. దేశ వ్యాప్తంగా అంబరాన్ని అంటిన సంబరాలు. జయ జయహొా భారత్.

ఇది ఒక అద్భుతం. చరిత్రలో లిఖించ దగ్గ నూతన పరిణామం. Dt. of launching 14th Dt. Of landing 23rd Total '5' ఇది కూడా విజయానికి తోడు ఐనది.


డా. నండూరి రామకృష్ణ

# చలో విజయవాడ ను జయప్రదం చేయాలి-సీఐటీయు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,గతంలో మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని యుజిడి ,మలేరియా, ఇంజనీరింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ రిస్క్ అలవాన్సు ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం అమలుచేసి డ్రైవర్లకు నెలకు 18500 వేతనం ఇవ్వాలని, సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని, పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని జరిగే చలో విజయవాడ కార్యక్రమం లో యలమంచిలి మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ ఆర్ రాము ప్రజా సంఘాల కన్వీనర్ కే సోమినాయుడు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు నారాయణ పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీలో జాప్యం చేస్తే చర్యలు తప్పవు



పాడేరు, (విశాఖ సమాచారమ్): అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లులకు, చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యావసర సరుకుల పంపిణీలో జాప్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో సిడిపివోలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిడిపివోలు, సూపర్వైజర్లు ప్రతినెల 20 నుండి 30 అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. గుడ్లు, పాలు, వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు నాణ్యతలను విధిగా తనిఖీ చేయాలని సూచించారు. గుడ్లు చిన్నవిగా ఉన్న, పాల ప్యాకెట్లు సక్రమంగా లేకపోయినా, నిత్యవసర సరుకులు నాసిరకంగా ఉన్న వెంటనే తిరస్కరించాలని సూచించారు. సిడిపిఓలు, సూపర్వైజర్లు గుడ్లు గోడౌన్ లను సందర్శించి 10 గుడ్ల ట్రేలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఒక గుడ్డు కచ్చితంగా 50 గ్రాములు ఉండాలని చెప్పారు. కాంట్రాక్టర్లు నిర్దిష్టమైన గడువులోగా నిత్యవసర సరుకులను సరఫరా చేయాలని చెప్పారు. నిత్యావసర సరుకుల సరఫరాలో జాతీయ చేస్తే సంబంధిత కాంట్రాక్టర్లకు జరిమానా విధించాలని పీడిని ఆదేశించారు. నెట్వర్క్ సదుపాయం లేని అంగన్వాడీ కేంద్రాల వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ సూర్యలక్ష్మి, పర్యవేక్షకులు రామచంద్రమూర్తి, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# టాటా గ్రూప్ అంబులెన్స్ వితరణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వాతావరణం లేదా వివిధ కారణాల వలన విపత్తులు సంభవించినప్పుడు వాటి నివారణ కార్యక్రమంలో పౌరులను భాగస్వామ్యం చేసేందుకు జివిఎంసి, ఎస్ఆర్యు సంయుక్తంగా కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో టాటా గ్రూప్ ప్రతినిధుల తో విపత్తుల నివారణ గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కమ్యూనిటీ ఆధారిత విపత్తుల ప్రమాద నిర్వహణ కార్యక్రమంలో(CBDRM) భాగంగా టాటా గ్రూప్ అత్యంత ఆధునికరమైన అంబులెన్స్ ను కింగ్ జార్జ్ హాస్పిటల్ కు అందించిందని మేయర్ తెలిపారు. దీనిని కింగ్ జార్జ్ హాస్పిటల్ పర్యవేక్షకులకు నేడు అందించామని తెలిపారు. అంతేకాకుండా విపత్తులు సంభవించినప్పుడు ఆయా ప్రాంత ప్రజలకు అవసరమయ్యే కమ్యూనిటీ కిచెన్ సామాగ్రిని ఎంపిక చేసిన 20 ప్రాంతాలలో ఆయా ప్రాంత సంఘాల వారికి టాటా గ్రూప్ అందించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, టాటా గ్రూప్ ప్రతినిధులు శ్రీరంగ్, ఈప్సిత దాస్, విజయ్, ఎన్జీవోస్, కమ్యూనిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయాన్ విజయం...మనందరికీ గర్వకారణం

ఇస్రో ప్రవేశపెట్టిన చంద్రయాన్ 3 మిషన్ విజయవంతం అవ్వడం మనందరికీ గర్వకారణం అని జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. భారతదేశం పట్ల ప్రపంచం సగౌరవంగా తలెత్తి చూసి శుభ సమయం ఇదని పేర్కొన్నారు. ఈ విజయానికి కారణమైన, ఇస్రో - ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ శాస్త్రవేత్తలు అందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

చంద్రయాన్-3 చరిత్ర సృష్టించిందని, జాబిల్లిపై ఇప్పటి వరకు ఏ దేశం దిగని దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ కాలు మోపి అంతరిక్షంలో భారత ప్రతిష్టను చాటి చెప్పింది అని కొనియాడారు.

ఈ అపురూపమైన ఘనత మన ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుండి నాంది పలకడం, మన రాష్ట్రానికి మరింత మధుర స్మృతి అని పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు



విజయనగరం: ఈ నెల 25 న కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయానికి శంఖుస్థాపన చేసేందుకు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో కలిసి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి జిల్లాకు వస్తున్న నేపథ్యంలో, పర్యటన ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్న దొర, బూడి ముత్యాల నాయుడు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి బుధవారం సాయంత్రం ఏర్పాట్లను పరిశీలించారు. మరడాం లోని సభా ప్రాంగణం, హెలిపాడ్, చిన మేడపల్లి వద్ద శంఖుస్థాపన జరిగే ప్రాంతాలను తనిఖీ చేశారు. అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. పలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. త్రాగునీరు అందించాలని సూచించారు. ముఖ్యంగా విఐపిలు, ఇతరుల వాహనాలు పార్కింగ్ ఏర్పాట్లు ప్రణాళికా బద్దంగా చేయాలన్నారు. హెలిపాడ్ వద్ద ముఖ్యులు వేచి ఉండటానికి అనువుగా టెంట్లు ఏర్పాట్లు చేయాలని, హెలిపాడ్ నుంచి శంఖుస్తాపన ప్రాంతానికి వెళ్లి వచ్చే మార్గంలో వాహనాలను నియంత్రించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి శాసన సభ్యులు సంభంగి వెంకట చిన అప్పలనాయుడు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, పార్వతీపురం ఐటిడిఎ పిఓ విష్ణు చరణ్, వివిధ శాఖల అధికారులు, వేదికల ఇంచార్జులు, సిబ్బంది పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## గణనీయంగా వైకాపా ప్రభుత్వ ప్రగతి

ఆయన అన్నారు. అలాగే 50వేలకు పైగా చిన్నతరహా పరిశ్రమలు స్థాపించి దాదాపు లక్షమందికి ఉపాధి అవకాశాలు కలిగేందుకు తమ ప్రభుత్వం యువతరాన్ని ప్రోత్సహించిందని సుబ్బారెడ్డి తెలిపారు.

గ్లోబల్ సమ్మిట్‌లో 13లక్షల 50వేల కోట్ల పెట్టుబడులు పారిశ్రామిక వేత్తలు ప్రకటించారని వారితో ఒప్పందాలు కూడా జరిగాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తాము గణనీయమైన పురోగతిని సాధించామని గ్రామీణ విద్యార్థులంతా ఈరోజు ఆంగ్ల మాధ్యమంలో చదవగలుగుతున్నారని అన్నారు. అలాగే బాలికల ఉన్నత విద్య కూడా ఎంతో ప్రోత్సహకరంగా ఉందని గత ప్రభుత్వంతో పోలిస్తే ఈ ప్రభుత్వం పరిపాలనలో అధికారులు ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారని సుబ్బారెడ్డి తెలిపారు. పాత్రికేయులు ప్రతిపాదనలు పంపిస్తే వారికి పెన్షన్ కూడా మంజూరు చేస్తామని ఆయన ప్రకటించారు.

పలువురు పాత్రికేయులు వేసిన అనేక ప్రశ్నలకు ఆయన సానుకూలంగా స్పందించారు. సంపూర్ణమైన వివరణలు కూడా ఇచ్చారు. తర్లువాడ కొండపై ఎవరికి ఎలాంటి భూమిని కేటాయించలేదని అదంతా ప్రభుత్వ ఆధీనంలోనే ఉందని అన్నారు. ఋషికొండలో జరుగుతున్న నిర్మాణాలు కేవలం టూరిజం శాఖ ఆధ్వర్యంలో నడిచే హోటల్ కోసమేనని అక్కడ ఎటువంటి అధికార కార్యాలయాలు ఏర్పాటు చేయడం లేదని సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్, వీఎంఆర్‌డీఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, డీసీసీబీ బ్యాంకు ఛైర్మన్ కోలా గురువులు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, అదీప్ రాజు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తదితరులు మౌనంగా పాల్గొన్నారు.

## ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు డాక్టర్ సీఆర్ రావు కన్నుమూత..!

**ఆయన మన ఆంధ్రాకు చెందిన వారే..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బళ్లారి జిల్లా హడగళిలో తెలుగు కుటుంబంలో డా సీఆర్ రావు 1920 సెప్టెంబరు 10న జన్మించారు. రాష్ట్రంలోని గూడూరు, నూజివీడు, నందిగామల్లో విద్యాభ్యాసం చేశారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ పూర్తి చేశారు. ఆ తర్వాత యూనివర్సిటీ ఆఫ్ కోల్‌కతాలో ఎంఏ స్టాటిస్టిక్స్ చేశారు. 1948లో కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థిగా చేరిన ఆయన ఆ తర్వాత క్రమంగా అదే సంస్థకు డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. అక్కడ రిటైర్డ్ అయిన తర్వాత అమెరికాలో స్థిరపడిపోయారు. అంతేకాకుండా అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ బఫెలోలో రీసెర్చ్ ప్రొఫెసర్‌గా కూడా పనిచేశారు. దాదాపు 19 దేశాల నుంచి 39 డాక్టరేట్లు అందుకున్నారు. ఇప్పటి వరకూ 477 రీసెర్చ్ పేపర్స్ సమర్పించారు. తన జీవిత కాలంలో 15 పుస్తకాలు రాశారు.

**సీఆర్ రావు పరిశోధనలు..**

**సీఆర్ రావు తన పరిశోధనలో భాగంగా 1945లో మూడు ప్రాథమిక ఫలితాలను విశ్లేషించారు.**

**మొదటిది..** క్రామెర్-రావు లోయర్ బౌండ్.

**రెండవది..** రావు-బ్లాక్‌వెల్ సిద్ధాంతం.

**మూడవది..** సమాచార జామెట్రీ విస్తృతికి కొత్త ఇంటర్ డిసిప్లినరీ ఫీల్డ్ అభివృద్ధి.

హైదరాబాద్‌లోని సీఆర్ రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమేటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ విభాగాలకు ఆయన వ్యవస్థాపకులు. ఆయన సేవలు కేవలం స్టాటిస్టికల్ విభాగానికే మాత్రమేకాకుండా ఎకనమిక్స్, జెనెటిక్స్, ఆంత్రోపాలజీ వంటి ఇతర రంగాలకు సైతం ఎంతగానో ఉపయోగపడినట్లు పలువురు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

## వైష్ణో దేవి దర్శనానికి వెళ్లే భక్తులకు గొప్ప శుభవార్త

టూర్ ప్యాకేజీ గురించి వివరంగా తెలుసుకుందాం వైష్ణో దేవి దర్శనానికి ప్లాన్ చేస్తూ రైల్వే ప్రత్యేక ప్యాకేజీని తీసుకువచ్చింది. ఇందులో అనేక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఇందులో మీరు వారణాసి, జౌన్‌పూర్, సుల్తాన్‌పూర్, లక్నో, షాజహాన్‌పూర్ నుండి రైలులో ప్రయాణించేటప్పుడు బోర్డింగ్ సౌకర్యం కూడా పొందుతారు.

## మీ ఆధార్ బయోమెట్రిక్ భద్రమేనా.?

ఇలాంటి చాలా చోట్ల నుండి తీసుకుంటున్న ఆధార్ డేటా తో క్లోనింగ్ ద్వారా ఖాతాలు ఖాళీ చేస్తున్నారు కేటుగాళ్ళు. ఈ మధ్య కాలంలో ఆర్బీఐ గైడ్ లైన్స్ పాటించకుండా ప్రైవేట్ ఏజెన్సీ ల ద్వారా ఎలాంటి వెరిఫికేషన్ లేకుండా పర్మిషన్ తీసుకోకుండా గత కొద్దీ కాలంగా CSP పాయింట్స్ అంటే కస్టమర్ సర్వీస్ పాయింట్స్ అని కొన్ని కేంద్రాలు ఏర్పడ్డాయి. మినీ బ్యాంక్ తరహాలో ఫినో బ్యాంకు ఉంటుంది. ఈ ఫినో బ్యాంక్ పాయింట్ తీసుకోవాలంటే ఆధార్, పాన్, కమర్షియల్ టాక్స్, ఇంటర్నెట్, సిస్టం, ఆఫీస్ ఉంటే చాలు ఇక్కడ ఆధార్ బయోమెట్రిక్ డబ్బులు డ్రా చేసేయ్యొచ్చు. ఇలాంటి ప్రైవేట్ బ్యాంకులకు ఇచ్చే మిషన్స్ ద్వారానే ఐడీ తీసుకుని ఎక్కడో అడవుల్లో కూర్చుని బయోమెట్రిక్ క్లోనింగ్ ద్వారా డబ్బులు డ్రా చేస్తున్నట్లుగా గుర్తించారు పోలీసులు. ఎవరు డ్రా చేస్తున్నారు, ఎక్కడ డ్రా చేస్తున్నారు అని ఎంక్వరి చెయ్యటానికి వెళ్లిన పోలీసులకు సైతం ఇలాంటీ బ్యాంకులు సహకరిస్తున్నట్లు బయటపడింది. ఇలాంటి వాటికీ పులిస్టాప్ పడాలంటే బయోమెట్రిక్ లాక్ పెట్టుకోవాలంటున్నారు పోలీసులు.

## జిల్లాలో గంజాయి లభ్యత, రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి : కలెక్టర్

అదే విధంగా షిపింగ్ బోట్స్ ద్వారా రవాణా అరికట్టడానికి మైరైన్ పోలీస్, ఫిషరీస్ శాఖలతో చర్చించి వారి సహకాన్ని పొందాలన్నారు.

జిల్లాలో పలు ప్రాంతాలలో రాత్రి వేళల్లో గంజాయికి అలవాటు పడిన వారు దీనిని చేవించడం జరుగుతోందని, దీని వల్ల పలు సమస్యలు ఎదురవుతున్నట్లు వార్తలు వస్తున్నాయని , కావున జిల్లాలో సదరు ప్రాంతాలను పరిశీలించి అక్కడ లైటింగ్ ఏర్పాటు, పెట్రోలింగ్ పెంచడం వంటి చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో ఎస్.ఇ.బి, అడిషనల్ ఎస్పీ బి. శ్రీనివాసరావు, ఎ డి సి పి క్రైమ్ డి.గంగాధరం , ఆర్డీవో హుస్సేన్ సహేబ్, డీఈవో చంద్రకళ , ఎ.డి (డ్రగ్ కంట్రోల్ ) కె.జి.హెచ్ సైకియాట్రి నిపుణులు , డీఎంహెచ్వో పి జగదీశ్వరరావు , కస్టమ్స్ , ఫారెస్ట్ , మెంటల్ కేర్ , పలు ఎన్.జి.ఓ ప్రతి నిధులు , నేవీ అధికారులు హాజరైయ్యారు .

## బ్లూ ఎకానమీ అభివృద్ధికి సత్వర చర్యలు

అన్నారు. మేరీ టైం సమ్మిట్ లో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన పెట్టుబడుదారులందరూ ప్రణాళికలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోర్టు చైర్మన్ అంగముత్తు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ సమ్మిట్ ను విజయవంతం చేయడానికి విశాఖ పోర్టు అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు అంతర్జాతీయంగా సమ్మేటికు ప్రాచుర్యం పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతూ విదేశీ పెట్టుబడులను సైతం ఈ రంగంలో ఆకర్షించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.

# విశాఖ సమాచారమ్

గురువారం 24-08-2023


## తిరుమల మహిమ

దాదాపు యాభై సంవత్సరాల క్రితం, పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన సంఘటన. పెరుగుతున్న భక్తుల రద్దీని తట్టుకుని మంచి దర్శనం కల్పించడానికి తితిదే ఎప్పుడూ ఏవో ప్రణాళికలు రచిస్తూనే ఉంటుంది. అలా ఒకసారి పౌర సంబంధాల అధికారి మరియు దేవస్థానం సభ్యుల కలిసి ఒక పథకం ఆలోచించారు.

మామూలుగా జయవిజయులను దాటి స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులు మరలా అదే దారిలోనే బయటకు రావడం ఆనవాయితీ. అలా కాకుండా అర్ధమండపం యొక్క ప్రక్క గోడలు తొలగించి అక్కడ ద్వారములు తెరిస్తే, వాటినుండి దర్శనం చేసుకున్న భక్తులు కుడిఎడమలకు వెళ్ళవచ్చు. దీనివల్ల భక్తుల రద్దీని భరించవచ్చు. ఇది అమలు చెయ్యాలనుకున్న ప్రతిపాదన.

దీని గురించి లోతుగా చర్చించి నలభై లక్షల వ్యయంతో అమెరికా నుండి కటింగ్ మెషిన్ ను కొనుగోలు చెయ్యాలని నిర్ధారించారు. ఇదంతా విని అక్కడే ఉన్న శ్రీ గణపతి స్థపతి గారి మనస్సు కలతపడింది. మనస్సులోని బాధ మోహంలో కొట్టొచ్చినట్టు కనబడుతోంది. అక్కడే ఉన్న ఒక మంత్రి దీన్ని గమనించారు. స్వయంగా స్థపతి గారినే, "ఎందుకు స్థపతి గారు మౌనంగా ఉన్నారు? ఈ నిర్ణయం మీకు సమ్మతమే కదా?" అని అడిగారు.

"నా అభిప్రాయాల్ని నేను చెప్పవచ్చునా?" అని అడగగా, సరే అన్నట్టు తలూపారు మంత్రిగారు. దేవాలయ అగమ పద్ధతులను అనుసరించి వేలఏళ్ళ క్రితం అగమ శాస్త్రంలో ఉద్ధండులైన మహాత్ముల చేత కట్టబడింది ఈ దేవాలయం. గర్భాలయం ముందర ఉన్న అర్థ మండపం పరమ పవిత్రమైనది. దారికోసమని ఆ మండపం గోడలను కూల్చడం సరైన పని కాదు. అలా జరిగిన పక్షంలో వేంకటేశ్వర స్వామివారి పవిత్రత, శక్తికి ఆటంకం ఏర్పడవచ్చు. ఈ పడగొట్టే ప్రణాలికను ఆపేయడం మంచిది అని ధైర్యంగా చెప్పారు.

సభ్యులందరూ ఈ కొత్త ఆలోచనని అప్పటికే ఏకగ్రీవంగా ఆమోదించడంతో, స్థపతి గారి మాటలను పట్టించుకోలేదు. దిన్ని కార్యరూపంలోకి తీసుకురావడానికి పనులన్నీ అక్కడే జరిగిపోయాయి. ఇక చేసేదిలేక అందరి బలవంతం పైన స్థపతి కూడా సంతకం పెట్టవలసి వచ్చింది. అప్పటినుండి స్థపతి గారి మనస్సు ప్రశాంతతను కోల్పోయింది. గుండె బరువెక్కగా అక్కడినుండి వెళ్ళిపోయారు. దీన్ని ఎలాగైనా ఆపాలని పరి పరి విధాల ఆలోచిస్తున్నారు. ఈ సమయంలో సాక్షాత్ పరమేశ్వర స్వరూపుడైన పరమాచార్య స్వామివారు తప్ప ఎవరూ సహాయం చెయ్యలేరని నిర్ణయించుకున్నాడు. వెంటనే మహాస్వామివారి వద్దకు పరుగులు తీసాడు. కార్వేటి నగరం చేరేటప్పటికి ఉదయం అయ్యింది. బాధపడిన మనస్సుతో పరమాచార్య స్వామివారిని దర్శించగానే కళ్ళ వెంట అదేపనిగా నీరు వస్తోంది. మహాస్వామివారు వేళ్ళను నుదుటిపై మూడు నామాలవలె చూపిస్తూ, "అక్కడి(తిరుమల) నుండే వస్తున్నావా?" అని అడగడంతో కాస్త కుదుటపడ్డాడు. "అవును" అని మహాస్వామి వారితో తన బాధనంతా చెప్పుకుందామని నోరుతెరవగానే, చేతి సైగ ద్వారా అగమన్నారు స్వామివారు. "ఇప్పుడు ఏమి చెప్పాల్సిన అవసరం లేదు. ముందు వెళ్లి ఏమైనా తిను". తల్లి ప్రేమకంటే గొప్పది ఇంకేదైనా ఉంది అంటే అది పరమాచార్య స్వామీ వారి కరుణ మాత్రమె. ఎందుకంటే ఆ తల్లిప్రేమకు మాత్రమే తెలుసు స్థపతి రెండు రోజులుగా ఏమీ తినకుండా మదనపడుతున్నాడని. మఠసేవకుణ్ణి పిలిచి, "ఏదైనా హొటలుకు తీసుకుని వెళ్లి కడుపునిండా ఆహారం పెట్టించు" అని స్థపతితో పాటు పంపారు. ఆ సమయంలో కేవలం ఒక్క హొటల్ మాత్రమే తెరచి ఉంది. హొటల్ ఓనరుతో స్థపతి గారికి పెట్టిన ఆహారానికి పరమాచార్య స్వామివారు డబ్బు కడతారు అని చెప్పగా, "పరమాచార్య స్వామివారు పంపిన వారికి ఆహారం ఇవ్వడం నా పూర్వజన్మ సుకృతం" అని సిద్ధంగా ఉన్న వివిధ రకాలైన ఆహార పదార్థాలను వడ్డించారు.

తిన్న తరువాత వెళ్లి పరమాచార్య స్వామీ వారి ఎదుట నిలబడ్డారు. "ఇప్పుడు చెప్పు" అని స్థపతి చెప్పిన విషయాలను మొత్తం విని,, "అలా గోడలను తొలగిస్తే ఏమవుతుంది?" అని అడిగారు. "తిరుమల ఆలయంలో ఏ మార్పు అయినా పరమాచార్య స్వామివారికి చెప్పిన తరువాతనే అమలుపరుస్తారు. కాని ఇప్పుడు ఈ విషయాన్ని మీకు చెప్పలేదు. అర్థ మంటపాన్ని కదిలిస్తే మునుపటిలాగా వేంకటాచలపతి యొక్క దివ్యశక్తి జనులకు ప్రసరించదు. బహుశా వారి నిర్ణయాన్ని మీకు తెలపడానికి వారు ఇక్కడకు రావచ్చు. అప్పుడు మీరు దీనికి అనుమతి ఇవ్వవలదు" అని పరమాచార్య స్వామీ వారిని ప్రార్థించాడు. మానవజాతినే ఉద్ధరించడానికి ఈ భువిపై అవతరించిన మహాస్వామివారు తమ చల్లని చిరునవ్వుతో, "అంతా నీవు అనుకున్నట్టుగానే జరుగుతుంది. చింత వలదు" అని అభయమిచ్చారు. కొద్దిగా మనోవేదన తగ్గడంతో స్థపతి అక్కడినుండి వచ్చేశారు. బాగా అలసిపోవడం వల్ల ఆ రాత్రి బాగా నిద్రపట్టింది. ఎవరో తనని నిద్రలేపుతునట్టు అనిపించడంతో హఠాత్తుగా అనిపించసాగింది. భయంతో లేచి చూస్తె అక్కడ ఎవరూ లేరు. కాని తన అలసట బాధ అంతా తిరిపోయి, చాలా ఉల్లాసంగా అనిపించింది. వెంటనే అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఇంటికి పరిగెత్తాడు. గేటు దగ్గర ఉన్న సెక్యూరిటి గార్డు స్థపతి గారిని గుర్తుపట్టి అశ్చర్యంతో ఇంత ఉదయం రావాల్సిన పనేమితని అడిగాడు. వెంటనే తానూ ముఖ్యమంత్రి గారిని కలవాలని చెప్పారు. ముందస్తు సమాచారం లేనందున అతను అందుకు ఒప్పుకోలేదు. కాని, తిరుపతి గణపతి స్థపతి అంటే ఎవరో అందరికి తెలిసినదే కాబట్టి వారి కోరికను మన్నించడానికి ఒక అధికారి సమాయత్తమయ్యాడు. "అయ్యా, ఒక పని చేద్దాం. సరిగ్గా నాలుగున్నరకి కాఫీ తాగడానికి ముఖ్యమంత్రి గారు కిందకు వస్తారు. కిందకు వచ్చి హాలులోకి వెళ్ళేటప్పుడు, వారు మిమ్మల్ని చూస్తే సమస్య లేదు. లేదంటే మీరు ఉదయం దాకా అగవలసిందే" అని చెప్పాడు. పరమాచార్య స్వామివారు ఖచ్చితంగా దారి చూపిస్తారు అనే నమ్మకంతో, స్థపతి గారు అక్కడ నిలబడ్డారు. ముఖ్యమంత్రి గారు మెట్లు దిగుతూ వాకిట్లో నిలబడ్డ స్థపతిని చూశారు. "ఏంటి గణపతి ఇంత ఉదయాన్నే?" అని అడిగి, లోపలి రమ్మన్నారు. "తిరుమల దేవాలయానికి ప్రమాదం" అంటూ మొదలుపెట్టి మొత్తం జరిగిన విషయాన్నంతా చెప్పారు. స్థపతి చెప్పిందంతా విన్న తరువాత ముఖ్యమంత్రి గారి ముఖంలో కోపం కనపడింది. వెంటనే దేవాలయ వ్యవహారాలు చూసే మంత్రిని సంప్రదించారు. "మొన్న తిరుమలలో ఏం జరిగింది?" అని అడిగారు. "ఓహ్ అదా! మీతో ఆ విషయం మాట్లాడుదామనే మొత్తం వివరాలతో సిద్ధం అవుతున్నాను" అని బదులిచ్చారు మంత్రిగారు. ముఖ్యమంత్రి గారు కోపంతో "నేను అడిగింది ఏమి జరిగింది అని మాత్రమె?" ఈసారి ప్రశ్న చాలా సూటిగా వచ్చింది. మొత్తం తమ ప్రణాలికను వివరించారు మంత్రిగారు. ఇంకా ఏదో చెప్పబోయేంతలో, "ముందు నేను చెప్పేది విను. వెంకన్న జోలికి పోకండి" అని నిక్కచ్చిగా చెప్పారు. తిరుమల వేంకటేశ్వర స్వామీవారి విషయాల్లో అనవసరంగా తలదూర్చకండి అని చెప్పి సంభాషణ అక్కడితో ముగించారు. స్థాపతిని పంపుతూ, "తిరుమలకు ఏమీ జరగదు. నువ్వు నిశ్చింతగా వెళ్ళు" అని భరోసా ఇచ్చారు. పెద్ద బరువు దింపుకుని చాలా ఉత్సాహంగా తిరుగు ప్రయాణమయ్యారు స్థపతి. తనను నిద్ర నుండి లేపి, ఈ సమయంలో ముఖ్యమంత్రి గారిని కలిసి, ఇంట పెద్ద సమస్యకు పరిష్కారాన్ని చూపించింది ఏదో ఒక అదృశ్య శక్తి అని గ్రహించాడు.

వెంటనే పరమాచార్య స్వామివారి పలుకులు చెవిలో వినబడ్డాయి. "అంతా నువ్వు అనుకున్నట్టుగానే జరుగుతుంది" అన్న మాటలు గుర్తుకురావడంతో ఒక్కసారిగా ఒణుకు ప్రారంభమై ఒళ్ళు గగుర్పాటుకు గురైంది. వరుసగా జరిగిన ఈ సంఘటనలన్నీ కేవలం మహాస్వామివారు ఆశీస్సుల వలన మాత్రమె అని తలచి ఆ ఉషోదయ సమయంలో స్వామివారిని తలచుకుని పులకించిపోయాడు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

మెటీరియల్స్ సరఫరా

(1) టెండరు నెం. 30235696, తేదీ: 16.08.2023

పని పేరు: మెసర్స్ KNORR BREMSE తయారీ 3 ఫేజ్ ఎలక్ట్రిక్ లోకో మోటివ్‌లు (WAG9) కొరకు డ్రైవర్ విజిలెన్స్ డివైజ్ (CCB) కలుపుకుని బ్రేకు కంట్రోల్ సిస్టమ్ సరఫరా స్వరూపం జతపరచిన అనుబంధం-A ప్రకారం, స్పెసిఫికేషన్ CLW SPEC నెం. CLW/MS/3/001 ALT-16 లేదా తాజా ప్రకారం. తనిఖీ చేయువారు: TPI ఏజన్సీ, పరిమాణం: 1 సెట్

(2) టెండరు నెం. 30235724, తేదీ. 16.08.2023

పని పేరు: అనుబంధ-A నందు జతపరచిన సాంకేతిక స్పెసిఫికేషన్ వివరాలు ప్రకారం 3 ఫేజ్ ఎలక్ట్రిక్ లోకో మోటివ్ యొక్క PCBల కొరకు టెస్టింగ్ JIG డిజైన్, సప్లయి, ఎరక్షన్ టెస్టింగ్ మరియు కమీషనింగ్. వారంటీ: సప్లయి తేదీ 12 నుండి నెలలు, తనిఖీ చేయువారు: TPI ఏజన్సీ, పరిమాణం: 1 సెట్

సూచన: (టెండరు నెం. 1 ) మెటీరియల్స్‌ను 120 రోజులు లోగా & (టెండరు నెం. 2) మెటీరియల్ 60 రోజులు లోగా సప్లయి చెయాలి.

టెండరు తెరచు తేదీ & సమయం: (వ.నెం. 1 కొరకు) 12.09.2023న 1130 గంటలు & (వ.నెం. 2 కొరకు) 15.09.2023న 1500 గంటలు.

టెండరు పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్/ వాల్తేరు

PR-485/O/23-24


## ప్రథమ మేయర్ ఎన్ఎస్ఎన్ రెడ్డి సేవలు మరువలేనివి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్టణం ప్రథమ మేయర్ ఎన్ఎస్ఎన్ రెడ్డి సేవలు మరువలేనవని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె విశాఖ ప్రథమ మేయర్ ఎన్ఎస్ఎన్ రెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా సెంట్రల్ పార్క్ వద్ద ఉన్న అయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 1981వ సంవత్సరంలో ప్రథమ మేయర్ గా ఎన్ఎస్ఎన్ రెడ్డి విశాఖ నగరాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఆయన కాలంలో రోడ్ల విస్తరణ, త్రాగునీరు, విద్యుత్తు, పారిశుధ్యం, పార్కుల అభివృద్ధి కొరకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అంతేకాకుండా జనతా పార్టీ తరఫున 1978 వ సంవత్సరంలో రాష్ట్ర శాసనసభ్యులుగా పని చేశారని తెలిపారు.

మేయర్ గా ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి విశాఖ నగరాన్ని అభివృద్ధి చేశారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాస రావు, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, జివిఎంసి ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్)



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించేందుకు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్ ) ఎప్పుడూ ముందుంటారని ఆయన తనయుడు ముత్యాల సతీష్ పేర్కొన్నారు . ఈ మేరకు పట్టణంలోని విజయరామరాజు పేట ప్రాంతానికి చెందిన డి. వంశీ కు రాంచీలో నిర్వహించే జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో పాల్గొనేందుకు ఆయన ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా సతీష్ (సంజూ బాబు) మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు సమయ పాలన పాటిస్తూ, నిత్యం శ్రమిస్తూ ఏదో ఒక క్రీడలో రాణించాలన్నారు. క్రీడాకారులకు చేయూత అందించేందుకు ఎం వి ఆర్ ట్రస్ట్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. క్రీడలలో ప్రతిభ కనబరిచి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర, జాతీయ,అంతర్జా తీయ స్థాయి పోటీలకు అర్హత పొందిన క్రీడాకారులకు ఆర్థిక పరమైన భరోసా ఇవ్వడం వలన వారిలో ఆత్మ విశ్వాసం పెరుగుతుంద న్నారు. తద్వారా వారు మంచి నైపుణ్యం ప్రదర్శించి మనకు మంచి పేరు తెచ్చిపెడతా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ పిఎ సతీష్ కుమార్, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజం అభివృద్ధి



పాడేరు, (విశాఖ సమాచారమ్): విద్య ఆంధ్ర ప్రదేశ్ కు భవిష్యత్తు, విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతోందని సి. ఆర్. మీడియా చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. వై ఎస్ ఆర్ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో అవర్ స్టేట్ అవర్ లీడర్ లో భాగంగా సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం అనే అంశంపై ఐటిడిఏ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఏజెన్సీలో ప్రకృతి, గిరిజన సంస్కృతి గొప్పవని అన్నారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసారని చెప్పారు. నాడు నేడులో ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్ది, విద్యా పరమైన మౌలిక వసతులు సమకూర్చారని, పేద విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చారని చెప్పారు. బైజూస్, ట్యాబ్లను, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. ప్రతీ పేద విద్యార్థికి ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో అమ్మ ఒడి, విద్యాకానుక, విద్యాదీవెన, విదేశీ విద్యాదీవెన పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఒకటవ తరగతి నుండి పిజి వరకు ఉచిత విద్యను అందిస్తున్నాదని చెప్పారు.

పాడేరు శాసన సభ్యురాలు కొట్టు గుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు ప్రతీ పల్లెకు చేరుతున్నాయని చెప్పారు. విద్యార్థుల్లో నాణ్యమైన విద్యకు డిమాండ్ పెరిగిందన్నారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలు కిల్లకోట, బొయితిలి వంటి పాఠశాలలను నాడు నేడులో అభివృద్ధి చేసి విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, గ్రీన్ బోర్డు, డిజిటల్ క్లాస్ రూంలు వంటి మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఐటిడిఏ ఆధ్వర్యంలో వేపగుంట వై టిసిలో అందించిన సివిల్స్ శిక్షణ పొందిన ఇద్దరు గిరిజన యువతులు గ్రూప్ -1 ఉద్యోగాలు సాధించారని చెప్పారు.

అనంతరం స్థానిక శ్రీకృష్ణాపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థినులు, తలిదండ్రులతో ముచ్చటించారు. పాఠశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. పాఠశాలలు సుందరంగా ఆహ్లాదకర వాతావరంలో ఉన్నాయన్నారు. విద్యాభివృద్ధిపై చక్కగా మాట్లాడిన డిగ్రీ కళాశాల విద్యార్థులు జన్ని సాయి కిరణ్, పామర్తి హేమాంజలి లను, శ్రీకృ ష్ణాపురం బాలికల పాఠశాల లో తొమ్మిదవ తరగతి విద్యార్థినులు ఎస్. పవిత్ర, ఆర్ మనీషా లేఖలను శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకర రావు, ఎం. వేంకటేశ్వర రావు, జిల్లా విద్యా శాఖాధికారి సలీం భాషా, ఎ ఎస్ డి శ్రీనివాస జీవన్, శాంత మూర్తి, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, సహాయ గిరిజన సంక్షేమాధికారి ఎల్. రజని, ప్రధానోపాధ్యాయురాలు మంజుల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు మినుముల సరస్వతి, గొందూరు సర్పంచ్ రాంబాబు, పలువురు అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుల మత మూఢత్వ నిర్మూలన కోసం యువత పాటుపడాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మూఢనమ్మకాల నిర్మూలన సంఘం అనకాపల్లి జిల్లా ఇంఛార్జిగా పోలేపల్లి గ్రామం బుచ్చియ్యపేట మండలం కు చెందిన గోల్కొండ శ్రీనివాసరావుని అలాగే విశాఖపట్నం జిల్లా ఇంఛార్జి గా తాటిచెట్లపాలెం కు చెందిన పక్కే రమేష్ నియమిస్తున్నట్లు సంఘ వ్యవస్థాపకులు, సామాజిక ఉద్యమ కారులు డాక్టర్ బైరి నరేష్ ప్రకటించారు. బుధవారం ఆగష్టు 23న విశాఖపట్నం యంవిపి కాలని స్వేచ్ఛ భవన్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ సందర్భంగా బైరి నరేష్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ సంస్కృతి కోసం కుల మత మూఢత్వ నిర్మూలన కోసం యువత పాటుపడాలి అన్నారు. రోజురోజుకీ సమాజం కులమతాల పేరుతో విచ్ఛిన్నం అవుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో పేరుకుపోయిన అజ్ఞానాన్ని తొలగించకుండా అభివృద్ధి సాధించలేం అన్నారు.

జిల్లాలోని నాస్తిక హేతువాదులు మానవతావాదులు బుద్ధుడు పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచనపరులందరూ గోల్కొండ శ్రీనివాసరావు కి అండగా నిలబడాలని, అన్ని మండలాలలో కమిటీలు వేసి బలమైన నిర్మాణం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17న జరిగే ఆవిర్భావ సమావేశంకు సన్నద్ధం కావాలని కోరారు.

ఈసందర్భంగా మూఢనమ్మకాల నిర్మూలన సంఘం అనకాపల్లి జిల్లా ఇన్చార్జి గోల్కొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరిని కలుపుకొని తన శక్తి మేరకు ఈ ప్రాంతంలో శాస్త్రీయ విజ్ఞాన ప్రచారంలో తన పాత్ర పోషిస్తానని అన్నారు.

ఈ సమావేశంలో విశాఖ జిల్లా ఇంఛార్జి పక్కె రమేష్ విశాఖ పురప్రముఖులు గుడాల ఈశ్వరరావు, గూడెల రాజు, కూరాకుల శంకర్ రావు, మూలపర్తి శ్రీను, ఎ గణేష్, కె శివ, వై బాలక్రిష్ణ, ఎ యస్ సుదర్శన్, వి రమణ, ప్రొఫేసర్ డా. పొన్నాడ శ్రీనివాస్, బొట్ట నాగేశ్వరరావు, మచ్చ నాగరాజు , మామిడి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## 2027 నాటికి 10 మిలియన్ల విక్రేతలను డిజిటలైజ్ చేయాలనే లక్ష్యాన్ని మీషో ఆవిష్కరించింది, భారతదేశం యొక్క ఎంఎస్ఎంఈలను డిజిటల్ యుగంలోకి నడిపిస్తుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ కామర్స్‌ను ప్రజాస్వామ్యం చేయాలనే లక్ష్యంతో, భారతదేశం యొక్క ఏకైక నిజమైన ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో 2027 నాటికి 10 మిలియన్ల చిన్న వ్యాపారాలను ఆన్‌బోర్డ్ చేయడం మరియు వాటిని ఆన్‌లైన్‌లో విజయవంతం చేయడంలో సహాయపడే లక్ష్యాన్ని ప్రకటించింది. ఆగస్టు 22న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చేసిన ప్రకటన, అట్టడుగు స్థాయిలో ఎస్ఎంబి సాధికారతకు ఫ్లాగ్ బేరర్‌గా మీషో ఇమేజ్‌ను అలంకరించింది. ఆకాంక్షాత్మక లక్ష్యం మీషో యొక్క ప్రస్తుత విక్రయదారుల సంఖ్య 1.3 మిలియన్ల యొక్క అద్భుతమైన పది రెట్లు విస్తరణను సూచిస్తుంది, డిజిటల్ వాణిజ్య రంగాన్ని స్వీకరించడానికి 40 లక్షల కంటే తక్కువ వార్షిక టర్నోవర్‌తో చిన్న, మధ్యస్థ మరియు స్థానిక సంస్థలకు ఏకకాలంలో కొత్త అవకాశాలను అన్‌లాక్ చేస్తుంది. వార్షిక టర్నోవర్ 40 లక్షల కంటే తక్కువ ఉన్న వ్యాపారాల కోసం ఆన్‌లైన్ విక్రయాల కోసం తప్పనిసరి జిఎస్‌టి ఆవశ్యకతను సడలించడానికి భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఈ చొరవ కూడా సరితూగుతుంది.

RedSeer ఇటీవలి నివేదిక ప్రకారం, భారతదేశం 85 మిలియన్ల ఎంఎస్ఎంఈలను కలిగి ఉంది, అయితే ప్రస్తుతం కేవలం 1.5 మిలియన్లు మాత్రమే ఆన్‌లైన్ రంగంలో పనిచేస్తున్నాయి. ఈ స్పష్టమైన అసమానత ఈ రంగంలోని అపారమైన అన్‌టాప్ చేయని సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది - దేశంలోని ప్రతి మూలలో ఉన్న అతి చిన్న అమ్మకందారులకు కూడా ఇ-కామర్స్ విప్లవంలో పాలుపంచుకోవడానికి మరియు వారి వ్యాపారాలను మెరుగుపర్చడానికి శక్తివంతం చేయగల సామర్థ్యం.

## రింగ్ రోడ్ నెట్ గ్రౌండ్లో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో కోట్నీ వీధిలో వెలిసిన శ్రీ మరిడిమాంబ అమ్మవారు ఈనెల 31న పండగ మహోత్సవ సందర్భంగా కోరుకొండ రాఘవ మిత్రమండలి ఆధ్వర్యంలో బుధవారం రింగ్ రోడ్ నెట్ గ్రౌండ్లో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నారు, ఈ పోటీలు ఏడు రోజులపాటు జరుగుతాయి ,ఈ పోటీల్లో మొదటి బహుమతిగా 10 వేల రూపాయలు నగదు, రెండో బహుమతిగా 5 వేల రూపాయలు, మెన్స్ అఫ్ ది మ్యాచ్, మెన్స్ అఫ్ ది సిరీస్ కూడా బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, 84 వ వార్డు ఇంచార్జ్, వైఎస్ఆర్సిపి పట్టణ కార్యదర్శి కోరుకొండ రాఘవ తెలియజేశారు.ఈ క్రికెట్ పోటీలు టౌన్ ఎస్ఐ వి సత్యనారాయణ ప్రారంభించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో. ఆలయ కమిటీ చైర్మన్ కోట్నీ శ్రీనివాసరావు. ధర్మకర్తలు. అలం ప్రసాద్, కోరుకొండ వాసు, సీతా నూకరాజు,కోటయర్ నాగరాజు, లకి డప్పు స్వప్న, కేతిరెడ్డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మ విభూషణ్ రాధాకృష్ణకు ఘన నివాళులర్పించిన సిపిఓ కార్యాలయం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సంఖ్యాక శాస్త్రవేత్త, యుగ పురుషులు, మహానుభావులు పద్మవిభూషణ్ ఆచార్య కల్యాణపూడి రాధాకృష్ణ రావు (102) పరిపూర్ణ ఆయుష్మంతులు, ఆరోగ్యవంతమైన జీవితం పూర్తి చేసిన అగ్రగణ్య గణిత సంఖ్యాక శాస్త్రవేత్త బుధవారం తుది శ్వాస విడిచారు.మన దేశానికి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ అనకాపల్లి జిల్లా సిపిఓ కార్యాలయంలో సిపిఓ జి.రామారావు , కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులర్పించారు.

## ఖాళీ ఉన్న అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు

రావికమతం, (విశాఖ సమాచారమ్): రావికమతం సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం కార్యాలయ పరిధిలో ఖాళీలు ఏర్పడ్డ అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి ఉషారాణి తెలిపారు .ఈ సందర్భంగా ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో గల రావికమతం ,చోడవరం, బుచ్చయ్య పేట, రోలుగుంట మండలాలలో అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడీ కార్యకర్తలు, అంగన్వాడి సహాయకురాలు, పోస్టులు -5 మంజూరైనట్లు ఆమె తెలిపారు .కాళీలు ఏర్పడ్డ స్థానాలను భర్తీ చేసేందుకు గాను ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది అన్నారు. ఈ ఈనెల 23 నుండి 29 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. వివరాలు ప్రకారం అంగనవాడి సహాయకురాలు పోస్టుల వివరాలు నరసయ్యపేట (ఓసి) రాజాం- 2 (బీసీ డీ) గాంధీ గ్రామం - 3 (ఎస్సి) జే. నాయుడుపాలెం- 2 (బిసి బి) టి . అధ్యాపురం -1( ఓ సి) రోస్టర్ ప్రకారం భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు .ఈ రాష్ట్ర ప్రకారం ఆయా కేటగిరీలకు సంబంధించిన వారు మాత్రమే ఆయా ఖాళీలు ఏర్పడ్డ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# కరివేపాకును ఇలా తింటే రక్తంలో చక్కెర స్థాయి 100% తగ్గుతుంది



కరివేపాకులను సాధారణంగా దక్షిణ భారత వంటకాల్లో చేర్చి ఆహారం యొక్క రుచి మరియు వాసనను పెంచుతారు. మీ జుట్టు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడటానికి అన్ని ఆహారాలకు జోడించిన కరివేపాకులను నూనెలో కూడా ఉపయోగించవచ్చు. భారతీయ సాంప్రదాయ వైద్యమైన ఆయుర్వేదంలో కూడా కరివేపాకులను ఎక్కువగా ఉపయోగిస్తారు.

బీటా కెరోటిన్ మరియు విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న కరివేపాకు మన ఆరోగ్యానికి అద్భుతాలు చేస్తుంది. మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడం నుండి టైప్-2 మధుమేహం మరియు గుండె జబ్బులను నివారించడంలో సహాయపడటం వరకు, ఇది మీకు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది.

గుండె జబ్బులు, ఇన్ఫెక్షన్లు మరియు వాపు వంటి ఆరోగ్య పరిస్థితులను నిర్వహించడంతో పాటు, మీ రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో ఇది సహాయపడుతుందని చెప్పబడింది. కాబట్టి, కరివేపాకు ఆకులను డాక్టర్ సలహా మేరకు మీ ఆహారంలో మధుమేహం నిర్వహణకు ఒక అద్భుతమైన మూలికగా తీసుకోండి.

కరివేపాకు రక్తంలోని అధిక చక్కెర స్థాయిలను 45 శాతం తగ్గిస్తుందని ఒక అధ్యయనం సూచిస్తుంది. రక్తంలో గ్లూకోజ్‌ను స్థిరీకరించడంలో సహాయ పడటంతో పాటు, కరివేపాకు మధుమేహం యొక్క సమర్థవంతమైన నిర్వహణలో సహాయ పడుతుంది.

కరివేపాకులో విటమిన్లు, బీటా కెరోటిన్ మరియు కార్బజోల్ ఆల్కలాయిడ్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అవి ఫ్రీ రాడికల్స్ నుండి ఆక్సీకరణ నష్టంతో సంబంధం ఉన్న అనేక వ్యాధులను నివారిస్తాయి. ఆ జాబితాలో టైప్ 2 మధుమేహం అగ్రస్థానంలో ఉంది.

కరివేపాకులో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయని చెబుతారు. ఇది జీర్ణక్రియను నెమ్మదిస్తుంది మరియు వేగంగా జీవక్రియలో సహాయపడుతుంది. ఇది మీ శరీర బరువు మరియు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది. కరివేపాకు మీ ఇన్సులిన్ చర్యను పెంచుతుంది మరియు శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించి నప్పుడు, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి.

మధుమేహం ఉన్నవారిలో స్టార్చ్-టు-గ్లూకోజ్ విచ్ఛిన్నం రేటును తగ్గించే సమ్మేళనాలు ఇందులో ఉన్నాయి. అందువలన, ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రిస్తుంది. కాబట్టి మధుమేహ రోగులు ఆహారంలో కరివేపాకులను ఎక్కువగా చేర్చుకోవాలి.

కరివేపాకును ఎలా ఉపయోగించాలి? మీరు ఉదయం ఎనిమిది నుండి 10 తాజా కరివే పాకులను నమలవచ్చు లేదా కరివేపాకు రసం తయారు చేసి ప్రతిరోజూ ఉదయం త్రాగవచ్చు. వాటి పూర్తి ప్రయోజనాలను పొందేందుకు వాటిని కూరలు, అన్నం వంటకాలు మరియు సలాడ్‌లకు జోడించండి.

కరివేపాకును క్రమం తప్పకుండా తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించండి. డాక్టర్ సూచించిన విధంగా కరివేపాకులను మీ ఆహారంలో చేర్చుకోండి. ఈ ఆకులు మరియు ఔషధాల యొక్క ఏకకాల వినియోగం రక్తంలో చక్కెర స్థాయిలను గణనీయంగా తగ్గించడంలో సహాయపడుతుంది.

# తలపై బట్టతల బాగా కనబడుతున్నదా?



**జుట్టు సంరక్షణ చిట్కాలు:** స్త్రీలలాగే పురుషులు కూడా జుట్టు రాలడం వల్ల చాలా ఇబ్బంది పడుతుంటారు. సహజంగానే, రోజుకు కొంత మొత్తంలో జుట్టు రాలిపోతుంది. కానీ అంత కంటే ఎక్కువ జుట్టు రాలిపోతే వెంటనే జుట్టును జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందని అర్థం.

సాధారణంగా మహిళలు తమ అందాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ కొంత సమయాన్ని వెచ్చిస్తారు. పురుషులు అలా కాదు. అందాన్ని పెంచడంలో జుట్టు కూడా ముఖ్యపాత్ర పోషిస్తుంది.

పురుషులు అధిక జుట్టు రాలడాన్ని ఎదుర్కొంటే, వారు జుట్టు రాలడాన్ని నివారించడానికి చర్యలు తీసుకోవాలి. లేదంటే జుట్టు రాలడం వల్ల బట్టతల వచ్చే అవకాశం ఉంది. అప్పుడు వృద్ధాప్య రూపాన్ని పొందుతారు.

పురుషుల కోసం కొన్ని ఓవర్‌నైట్ హెయిర్ మాస్క్‌లు క్రింద ఉన్నాయి, ఇవి జుట్టు రాలడాన్ని నిరోధించగలవు మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు మందంగా పెరగడాన్ని ప్రోత్సహిస్తాయి. ఈ హెయిర్ మాస్క్‌లను అప్లై చేయడానికి మీరు ఒంటరిగా సమయాన్ని వెచ్చించాల్సిన అవసరం లేదు. దీన్ని రాత్రి పడుకునే ముందు మీ తలకు పట్టించి, మరుసటి రోజు ఉదయం శుభ్రం చేసుకోవాలి.

**1. కలబంద, ఆలివ్ నూనె మరియు గుడ్డు పచ్చసొన:** ఈ హెయిర్ మాస్క్ కోసం ముందుగా మీరు ఒక గిన్నెలో గుడ్డులోని పచ్చసొనను తీసుకోవాలి. తర్వాత 4 టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్ మరియు 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్ కలపాలి.

తర్వాత ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి, తలకు షవర్ క్యాప్ వేసుకుని రాత్రంతా నాననివ్వాలి. మరుసటి రోజు ఉదయం తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి.

**2. ఉల్లిపాయ రసం:** ఉల్లిపాయల్లో ఉండే సల్ఫర్ జుట్టు రాలడాన్ని నివారిస్తుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. కొంచెం ఉల్లిపాయ తీసుకుని మెత్తగా వడకట్టి రసం తీసుకోవాలి. తర్వాత దీన్ని స్ప్రే బాటిల్‌లో పోసి రాత్రి పడుకునే ముందు తలకు స్ప్రే చేసుకోవాలి. తర్వాత మీ తలపై షవర్ క్యాప్ వేసి రాత్రంతా నాననివ్వండి మరియు మరుసటి రోజు ఉదయం తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి.

**3. పాలు మరియు తేనె:** పచ్చి పాలు జుట్టును మృదువుగా చేస్తాయి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఒక గిన్నెలో 1 టేబుల్ స్పూన్ తేనె తీసుకుని, 1/2 కప్పు పాలు పోసి కలపాలి. తర్వాత దీన్ని రాత్రి పడుకునే ముందు తలకు పట్టించి రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం జుట్టును కడగాలి. ఇలా వారానికి ఒకసారి పాటిస్తే మంచి ఫలితాలు పొందవచ్చు.

**4. గ్రీన్ టీ మరియు నిమ్మరసం:** నిమ్మకాయ జుట్టు నాణ్యత మరియు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. అలాగే గ్రీన్ టీలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఒక గిన్నెలో 4-5 చుక్కల నిమ్మరసంతో 5 టేబుల్ స్పూన్ల గ్రీన్ టీ కలపాలి. తర్వాత దీన్ని తలకు పట్టించి రాత్రంతా నాననివ్వాలి. తర్వాత మరుసటి రోజు ఉదయం తేలికపాటి షాంపూతో మీ జుట్టును కడగాలి.

**5. మెంతులు మరియు పెరుగు:** జుట్టు రాలిపోకుండా ఉండేందుకు మెంతికూరను పురాతన కాలం నుంచి ఉపయోగిస్తున్నారు. ఎందుకంటే మెంతిలోని గుణాలు శిరోజాలకు రక్తప్రసరణను పెంచి, వెంట్రుకల కుదుళ్లకు పోషకాలు లభ్యమయ్యేలా చేసి జుట్టు వేగంగా పెరిగేలా చేస్తుంది. ఒక గిన్నెలో 1 టీస్పూన్ మెంతి పొడి మరియు 2-3 చెంచాల పెరుగు కలపండి. తర్వాత రాత్రి పడుకునే ముందు తలకు పట్టించి, షవర్ క్యాప్ వేసుకుని రాత్రంతా నాననివ్వాలి. చివరగా మరుసటి రోజు ఉదయం మీ జుట్టును కడగాలి.

**6. కొబ్బరి నూనె:** కొబ్బరినూనె అనేది ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండే సాధారణ పదార్థం. జుట్టు రాలడాన్ని నివారించడంలో ఈ కొబ్బరి నూనె ఉత్తమమైనదిగా పరిగణించబడుతుంది. కొబ్బరి నూనెలో యాంటీ ఫంగల్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలకు ఆటంకం కలిగించే మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే సూక్ష్మక్రిములను చంపుతాయి. దీని కోసం, కొబ్బరి నూనెను గోరువెచ్చగా, తలకు పట్టించి, షవర్ క్యాప్ ధరించి, రాత్రంతా నాననివ్వండి, మరుసటి రోజు ఉదయం మీ జుట్టును దువ్వండి.

# పిల్లలకు స్నాక్స్ ఇస్తున్నారా లేక విషం పెడుతున్నారా ?



చిన్న పిల్లలకు చిన్నప్పటి నుండే హెల్తీ ఫుడ్ ఇవ్వాలి. చిన్న పిల్లలు మారాం చేస్తున్నారు కదా అనో లేక చిన్న పిల్లలే కదా అని మీరే గారాబం చేస్తూనో ఏది పడితే అది తినడానికి ఇస్తే అది వారిని చిన్న వయస్సులోనే అనారోగ్యం బారినపడేలా చేస్తుంది. అంతేకాదు వాళ్లు చిన్నప్పుడు తిన్న చిరుతిళ్లు, జంక్ ఫుడ్ వాళ్లు పెరిగి పెద్దయి, ఒక వయస్సుకి వచ్చేసరికి వారి ఆరోగ్యం ఇంకొంత దెబ్బతినడం జరుగుతుంది. చిన్నపిల్లలు ఇష్టంగా తినే చాలా రకాల ఫుడ్స్ వారి ఆరోగ్యంపై స్లో పాయిజన్ తరహాలో పనిచేసేవే అనే విషయం తెలుసుకోండి. లేదంటే మీ పిల్లల ఆరోగ్యాన్ని మీరే పాడు చేసిన వారు అవుతారు. అందుకే పిల్లలకు ఇలాంటి ఆహార పదార్థాలు అస్సలే వడ్డించరాదు.

**షుగర్ అధికంగా ఉండే డ్రింక్స్ :** షుగర్ అధికంగా ఉండే సోడా, కూల్ డ్రింక్స్, ఎనర్జి డ్రింక్స్, ఫ్రూట్ జ్యూసులు చిన్న పిల్లలకు ఇవ్వకూడదు. ఆ మాటకొస్తే ఇలాంటి డ్రింక్స్ పెద్దవారికి కూడా మంచిది కాదు. కాకపోతే చిన్న పిల్లలపై ఇంకా ఎక్కువ ప్రభావం ఉంటుంది. ఇవి తాగితే సమస్య ఏంటంటే చిన్న పిల్లలు అధిక బరువు పెరిగి స్థూలకాయం బారిన పడటంతో పాటు దంతాల్లో పుప్పి వస్తుంది.

**చాక్లెట్స్, క్యాండీస్ :** చాక్లెట్స్, క్యాండీస్ వంటి వాటిలో తీపి కోసం ఎక్కువ మోతాదులో షుగర్ వినియోగిస్తారు. అందు వల్ల ఇవి ఎక్కువగా తినే చిన్న పిల్లలు అధిక బరువు పెరిగి అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఇంతకు ముందు చెప్పుకున్నట్టుగా చాక్లెట్స్, క్యాండీస్ ఎక్కువ తినడం వల్ల అందులోని షుగర్ వారి దంతాలను పుప్పిళ్ల బారిన పడేలా చేస్తాయి.

**చిప్స్ అండ్ ఫ్రైస్ :** చిన్నపిల్లలు చాక్లెట్స్ తరువాత మళ్లీ అంత ఇష్టంగా తినేవి చిప్స్ లేదా ఫ్రైస్ లాంటి ప్రాసెస్డ్ స్నాక్స్. కానీ ఇలాంటి స్నాక్స్ ఎక్కువ కాలం నిల్వ ఉండటం కోసం వాటిలో యాడెడ్ ప్రిజర్వేటిస్ కలపడంతో పాటు సోడియం ఎక్కువగా దట్టిస్తారు. వీటిని నూనేలో ఫ్రై చేయడం వల్ల ఇందులో శరీరానికి అనవసరమైన ఫ్యాట్, బ్యాడ్ కొలెస్ట్రాల్ వంటివి కూడా ఉంటాయి. ఇవి తింటే పిల్లలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది.

**ఎక్కువసేపు ఫ్రై చేసిన ఫుడ్స్ :** ఫ్రెంచ్ ఫ్రైస్, ఫ్రైడ్ చికెన్ అంటే చాలామంది చిన్న పిల్లలు లొట్ట లేసుకుంటూ తింటారు. కానీ ఇందులో ఉండే అన్‌హెల్తీ ఫ్యాట్స్, బ్యాడ్ కొలెస్ట్రాల్ వారిని అనారోగ్యంపాలు చేస్తాయనే విషయం వారికి తెలియదు. పెద్దలు కూడా చిన్న పిల్లలకు ఇష్టమైన స్నాక్స్ చేసిపెట్టి ఆనంద పడుతుంటారు కానీ తమకే తెలియకుండా తమ చిన్నారుల ఆరోగ్యం పాడు చేస్తున్నామని అస్సలే ఊహించరు.


**ఫాస్ట్‌ఫుడ్:** చాలామంది తల్లిదండ్రులు సమయాభావం వల్లనో లేక తమ పిల్లలు ఇష్టంగా తింటున్నారనే కారణం చేతనో తరచుగా వారికి ఇష్టమైన ఫాస్ట్ ఫుడ్ చేసి పెడుతుంటారు. కానీ నూడుల్స్ లాంటి స్నాక్స్ ఎక్కుగా మైద పిండితో తయారయ్యేవే. అవి తినడం వల్ల పౌష్టికాహార లోపం సమస్య వస్తుంది. ఎదిగే పిల్లలకు పౌష్టికాహారం అందించాలి కానీ అస్సలు ఏ మాత్రం పోషకాలే లేని ఫాస్ట్ ఫుడ్ పెట్టకూడదు. ఫాస్ట్ ఫుడ్స్‌లో పోషకాలు ఏమీ ఉండవు అనే విషయం మర్చిపోవద్దు.

**ట్రాన్స్-ఫ్యాట్స్ అధికంగా ఉండే ఫుడ్స్‌ని దూరం పెట్టండి :** బేకరి ఉత్పత్తుల్లో, వేపుళ్లలో ఈ ట్రాన్స్-ఫ్యాట్స్ అధికంగా ఉంటుంది. అందుకే వాటిని చిన్నారులకు ఎంత దూరం పెడితే అంత మంచిది అని సూచిస్తున్నారు పౌష్టికాహార నిపుణులు.

**కెఫైన్ ఎక్కువగా ఉండే ఫుడ్స్‌ని ఇవ్వొద్దు :** కెఫైన్ ఎక్కువగా ఉండే ఫుడ్స్ కానీ లేదా ఎనర్జి డ్రింక్స్ కానీ తీసుకుంటే అది పిల్లల్లో నిద్రలేమికి కారణం అవుతుంది. లేదంటే పడుకోవాల్సిన సమయంలో నిద్రపోకపోవడం, పడుకోకుండా మేల్కోవాల్సిన సమయంలో నిద్రపోవడం వంటి సైడ్ ఎఫెక్ట్ వస్తాయి.

**పచ్చివి, సరిగ్గా ఉడకని ఆహార పదార్థాలు :** పచ్చివి, సరిగ్గా ఉడకని ఆహార పదార్థాలు పిల్లలకు ఇవ్వకూడదు. అది వారి జీర్ణక్రియపై భారంపడేలా చేసి వారిని అనారోగ్యం పాలయ్యేలా చేస్తుంది. ఉదాహరణకు కూరగాయలు, కోడి గుడ్లు, మాంసం, చేపలు వంటివి పూర్తిగా ఉడికించిన తరువాతే వడ్డించాల్సి ఉంటుంది. లేదంటే అవి చూపించే సైడ్ ఎఫెక్ట్ కారణంగా చిన్న పిల్లలు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

# రాత్రుళ్ళు నిద్రపట్టడం లేదా?



సమయపాలన లేని ఆహారపు అలవాట్ల వల్ల చాలామందికి సరైన నిద్ర ఉండదు. దీని కారణంగా మరుసటి రోజు చాలా అలసి పోయినట్లు కనిపిస్తారు. ఇది కాకుండా ఏ పని చేయాలని అనిపించదు. కొన్నిసార్లు అధిక ఒత్తిడి కారణంగా నిద్రపోవడం సాధ్యం కాదు. అటువంటి పరిస్థితిలో జనాలు మందులను ఆశ్రయిస్తున్నారు. మందులు ఆరోగ్యానికి హానికరమని అందరికి తెలుసు. అయినా తప్పడం లేదంటున్నారు. ముఖ్యంగా వైద్యుడిని సంప్రదించకుండా ఎలాంటి టాబ్లెట్లు వేసుకోకూడదు. సరైన నిద్ర కోసం ఈ చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**గాడ్జెట్‌లను స్విచ్ ఆఫ్ చేయండి:** చాలా మంది వ్యక్తులు ఎక్కువ సమయాన్ని గాడ్జెట్‌లతో గడుపుతారు. దీనివల్ల కంటిచూపు బలహీనపడుతుంది. ఇది కాకుండా వాటి నుంచి వెలువడే బ్లూ-రే ఆరోగ్యానికి హానికరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం మీరు స్క్రీన్‌కు దూరంగా ఉన్నప్పుడు మెలటోనిన్ హార్మోన్ విడుదల అవుతుంది. ఈ హార్మోన్ పీనియల్ గ్రంథి నుంచి విడుదలవుతుంది ఇది నిద్రపోవడానికి సహాయపడు తుంది. అందువల్ల రాత్రిపూట నిద్రించడానికి గంట ముందు అన్ని గాడ్జెట్‌లను ఆపివేయాలి.

**పుస్తకాలు చదవాలి:** పుస్తకం చదవడం మంచి అలవాటు. దీనివల్ల మనస్సు రిలాక్స్ అవుతుంది. నిద్రించే ముందు మీకు ఇష్టమైన పుస్తకాన్ని చదవవచ్చు.

**వేడిగా ఏదైనా తాగండి:** కొన్ని వేడి పానీయాలు తాగడం వల్ల మంచి నిద్ర వస్తుంది. పసుపు పాలు తాగితే మెదడుకు, పేగుకు ప్రయోజనకరంగా ఉంటుంది.

**పడుకునే ముందు స్నానం చేయండి:** నిపుణుల అభిప్రాయం ప్రకారం మంచి నిద్ర కోసం స్నానం చేయడం మంచి ఎంపిక. ఇది మీ నిద్రను మెరుగుపరుస్తుంది. నిద్ర నాణ్యత కూడా బాగుంటుంది.

**శ్వాస వ్యాయామాలు చేయండి:** నిద్రపోయే ముందు శ్వాస వ్యాయామాలు చేయవచ్చు. యోగా నిపుణులు, ఆధ్యాత్మిక గురువులు నిద్రించే ముందు శ్వాస వ్యాయామాలు చేయాలని సిఫార్సు చేస్తారు. నిజానికి నిద్రపోయే ముందు ప్రాణాయామం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. నిద్ర కూడా బాగా వస్తుంది.

# చేపలతో నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు

## తెలిశాక చికెన్ వద్దు-చేప ముద్దు అనాల్సిందే



నిత్యం తినే ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉంటేనే మన ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. అలాగే అన్ని రకాల వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చు. ఈ క్రమంలో పండ్లు, కూరగాయలను అను నిత్యం తీసుకోవడం మంచిది. అలాగే మీరు చేపలను కూడా ఆహారంలో భాగంగా చేసకోవచ్చు. చేపల్లో శరీరానికి కావాలసిన అన్ని రకాల పోషకాలు ఉండడంతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇంకా వీటిని తీసుకోవడం వల్ల బరువు తగ్గాలనుకున్నవారు కూడా మంచి ఫలితాలను పొందుతారు. మొత్తంగా వారంలో ఒక్క సారి అయినా చేపలను తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.

చేపలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు : చేపలను తినడం వల్ల శరీరానికి సత్వర శక్తి వస్తుంది. చేపల్లోని అమినో యాసిడ్స్ శారీరక అభివృద్ధి, బలానికి ఉపయోగపడతాయి.

చేపలలో ఒమేగా-2 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఇంకా రక్తపోటును నియంత్రించడంలో శరీరానికి సహాయపడతాయి.

చేపల్లో ఉండే ఒమేగా -3 కొవ్వు అమ్లాలు మన మెదడులోని న్యూరాన్ల అభివృద్ధిని స్థిరీకరించడంలో సహాయపడతాయి. ఫలితంగా మన మెదడు పనితీరు, సామర్థ్యం పెరుగుతాయి.

చేపలు శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్‌ను కలిగి ఉంటాయి, ఫలితంగా శరీరంలో పోషకాహార లోపం సమస్య ఎదురు కాదు.

కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి మినరల్స్‌ని కలిగిన చేపలు మన శరీరంలోని ఎముకలను బలోపేతం చేయడంతో కీలక పాత్ర పోషిస్తాయి. బోలు ఎముకల సమస్యలను నివారిస్తాయి.

చేపలలో ఉండే ప్రొబయోటిక్స్ జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను పెంచి, దాని పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో మలబద్ధకం, అజీర్తి, కడుపు నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది.

చేపలో ఉండే ప్రొటీన్, విటమిన్ డి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. గర్భిణీ స్త్రీలు, వారి శిశువుల ఆరోగ్యానికి కూడా చేపలు మేలు చేస్తాయి.

చేపలలో లభించే విటమిన్ ఇ, సెలీనియం మనకు నేచురల్ యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. ఈ కారణంగా కేశ, చర్మ సమస్యలను దూరం చేసుకోవచ్చు.

# రోజంతా కూర్చొని పని చేస్తున్నారా?



నేటి రన్-ఆఫ్-ది-మిల్ జీవితంలో, చాలా మంది వ్యక్తులు 8-9 గంటలు కంటిన్యూగా కూర్చొని పని చేస్తుంటారు. ఆఫీస్ అయినా, ఇల్లు అయినా మనం ఎక్కువసేపు ఒకే చోట కూర్చొని పనిచేయాలి. అయితే ఈ అలవాటు మీ ఆరోగ్యానికి ఎంత హానికరమో మీకు తెలుసా? ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల ఎముకలు, కండరాలలో నొప్పి, ఒత్తిడి తీవ్రంగా పెరుగుతుంది. అంతే కాకుండా ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. దీంతో పాటు, పొట్ట కూడా పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితిలో చింతించాల్సిన అవసరం లేదంటున్నారు ఆరోగ్య నిపుణులు. కొన్ని సాధారణ చర్యలను అనుసరించడం ద్వారా ఈ సమస్యల బారిన పడకుండా ఉండొచ్చని చెబుతున్నారు. మరి ఆ నివారణలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**చిన్న వ్యాయామాలు**

**స్క్వాట్స్:** స్క్వాట్స్ మీ తొడలు, తుంటి కండరాలను బలంగా మారుస్తాయి. చురుకుగా ఉంచుతాయి. ఇది జీవక్రియను కూడా వేగవంతం చేస్తుంది.

**జంపింగ్ జాక్స్:** ఈ వ్యాయామం చేయడం ద్వారా, కార్డియో బూస్ట్ పొందుతుంది. ఇది కేలరీలను బర్న్ చేస్తుంది.

**డెస్క్ ఎక్సర్‌సైజ్:** కుర్చీపై కూర్చున్నప్పుడు కాళ్లను పైకి లేపడం వంటి చిన్న చిన్న ఎక్సర్‌సైజ్‌లు చేయాలి.

**మెట్లు ఎక్కడం:** మెట్లు ఉంటే 10 నిమిషాలు పైకి క్రిందికి వెళ్లడం చేయాలి. ఇలా చేస్తే కాస్త రిలీఫ్ అవుతారు.

**ప్లాంక్:** ప్లాంక్ చేయడం వల్ల మీ కోర్ కండరాలు ఉత్తేజితం అవుతాయి. పొట్టను బిగుతుగా ఉంచడంలో సహాయపడుతుంది.

**నిలబడి పని చేయాలి:** ప్రతి గంటకు కాసేపు లేచి నిలబడి మీ పనిని చేసుకోవచ్చు.

**సాగదీయడం:** చేతులు పైకి లేపడం, కాళ్లను నిఠారుగా చేయడం, మెడను అటూ ఇటూ తిప్పడం వంటి కొన్ని సాధారణ స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి.

**ఎప్పటికప్పుడు లేచి ఫ్రెష్ అప్ అవ్వండి:** ప్రతి 30-60 నిమిషాలకు ఒకసారి లేచి కొంచెం నడవండి. ఇది మీ కండరాలకు విశ్రాంతినిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

**డెస్క్ వ్యాయామాలు:** మెడ, భుజాలను తిప్పడం, కాలి వేళ్లను పైకి క్రిందికి తిప్పడం వంటి కొన్ని సాధారణ వ్యాయామాలు కూర్చున్నప్పుడు కూడా చేయవచ్చు.

**ఎక్కువ నీరు త్రాగాలి:** నీరు త్రాగడం ద్వారా మళ్లీ మళ్లీ టాయిలెట్‌కి వెళ్లాల్సి వస్తుంది. అంటే ఈ కారణంగా మళ్లీ మళ్లీ లేవడానికి అవకాశం లభిస్తుంది. ఇది మీకు కదలికలను ఇస్తుంది.

**వ్యాయామం, యోగా:** క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, యోగా చేయడం కూడా చాలా ముఖ్యం. ఇది మీ శారీరక కమ్యూనికేషన్, కండరాల స్థితిని మెరుగుపరుస్తుంది.

**కళ్లను జాగ్రత్తగా చూసుకోండి:** మీరు కంప్యూటర్‌లో ఎక్కువసేపు పని చేస్తే, 20-20-20 నియమాన్ని అనుసరించండి. అంటే ప్రతి 20 నిమిషాలకు, 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడండి.

**సరైన పరికరాలను ఉపయోగించడం:** స్టాండింగ్ డెస్క్, ఎర్గోనామిక్ చైర్, ఇతర పరికరాలు మీకు సహాయపడతాయి.

**నిద్ర:** రెగ్యులర్ నిద్ర, మేల్కొనే సమయాన్ని సెట్ చేసుకోవాలి.

## నమ్మించి తీసుకెళ్లి ప్రియుడితో చంపించింది

### అనకాపల్లి జిల్లాలో ఘాతుకం



మృతుడు అప్పలనాయుడు, జానకి, రాము

**నర్సీపట్నం గ్రామీణం:** తన ఒడిలో తలపెట్టుకొమ్మని భార్య గోముగా అడిగితే ఎంత ప్రేమో అనుకున్నాడా భర్త. వెనుక నుంచి ఆమె ప్రియుడు తనను హతమార్చుతాడని ఊహించలేకపోయాడు. హత్యను రోడ్డుప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినా గాయాల తీరుపై స్థానికులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు విచారించి, హత్యకు గురైనట్టు గుర్తించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఏఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా విలేకర్లకు ఈ కేసు వివరాలను తెలిపారు. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కొత్త మల్లంపేటకు చెందిన గుడివాడ అప్పలనాయుడు (33), జానకి (24) భార్యాభర్తలు. పాత కృష్ణదేవి పేటకు చెందిన తాపీమేస్త్రి చింతల రాము (34)తో జానకికి వివాహేతర సంబంధం ఏర్పడింది. వీరిద్దరు రోజూ ఫోన్లో మాట్లాడుకోవడం గమనించిన భర్త జానకిని పని మాన్పించాడు. తమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భావించి భర్త అడ్డు తొలగించుకోవడానికి ప్రియుడితో కలిసి ఆమె పన్నాగం పన్నింది. భర్తకు మాయమాటలు చెప్పి ఈ నెల 20న కోటవురట్ల మండలం పాములవాకలోని పట్టాలమ్మతల్లి గుడికి తీసుకువెళ్లింది. తిరుగుప్రయాణంలో తాండవ నది గట్టు దాటాక బహిర్భూమికి వెళ్లాలంటూ బైకు ఆపించి రోడ్డుపక్కన జీడితోటలోకి తీసుకువెళ్లింది. కాసేపు కూర్చుందామని చెప్పి భర్త తలను ఒడిలో పెట్టుకుంది. అప్పటికే అక్కడ మాటువేసిన రాము తనవెంట తెచ్చుకున్న సుత్తితో తలవెనుక బలంగా కొట్టాడు. దీంతో అప్పల నాయుడు అక్కడికక్కడే కూలిపోయాడు. తర్వాత ఇద్దరూ కలిసి రాళ్లతో కొట్టి చంపేశారు. మృతదేహాన్ని రోడ్డుకు చేర్చారు. రాము అక్కడ నుంచి జారుకోగా జానకి అక్కడే ఉండి రోడ్డు ప్రమాదంలో తన భర్త చనిపోయాడంటూ వచ్చి, పోయేవారిని నమ్మించే ప్రయత్నం చేసింది. స్థానికులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు దర్యాప్తు చేశారు. హత్యచేసినట్లు గుర్తించి ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఏఎస్పీ వివరించారు.

# అనకాపల్లి నుంచే పోటీ చేస్తా - నా ఎలక్షన్ నిర్వహణ బాధ్యత మీదే!






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రసంగం ప్రత్యర్థులకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసినట్టుగా కనిపించింది. సుదీర్ఘంగా సాగిన తన ప్రసంగంలో అమర్నాథ్ అనేక విషయాలపై క్లారిటీ ఇచ్చారు. అనకాపల్లి నుంచి పోటీ చేస్తానని, కార్యకర్తలే తన బలమని, చెప్పుడు మాటలు విని తనను దూరం చేసుకోవద్దు అంటూ భావోద్వేగంతో చేసిన ప్రసంగం పలువురిని ఆలోచింపజేసే విధంగా చేసింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

"నా మీద నమ్మకం ఉంటే నాతో ఉండండి, నన్ను నమ్మిన వారిని నేను ఎప్పుడూ దూరం చేసుకోను. పలకరించ లేదనో లేక పట్టించుకోలేదనో నన్ను దూరం చేసుకోవద్దు. నా గుండెల్లో నా తల్లిదండ్రులకు ఏ స్థానం ఉందో అంతకు మించి నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు ఉంది." అని అమర్నాథ్ అన్నారు. మీపై ఉన్న అభిమానాన్ని బహిర్గతం చేయలేక పోయినా, మీకు కష్టం వస్తే ఆదుకోవడానికి నేనున్నాను అని అమర్నాథ్ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. నన్ను నమ్ముకున్న వారందరికీ ఏదో ఒక సమయంలో తగిన హోదా కల్పిస్తానని, ఇప్పటికే ఇది పలు సందర్భాల్లో రుజువైందని అమర్నాథ్ తెలియజేశారు. అనకాపల్లి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పదవుల కేటాయింపులలో తాను ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని, ఆయా నాయకులు కార్యకర్తలు సంప్రదింపులు జరుపుకొని తన దగ్గరికి వచ్చిన తర్వాతే ఆయా పదవులనుభర్తీ చేశానని అమర్నాథ్ వెల్లడించారు.

ఇది ఇలా ఉండగా వచ్చే ఎన్నికల్లో తాను అనకాపల్లి నుంచే పోటీ చేస్తానని, కార్యకర్తలే నా ఎలక్షన్ నిర్వహణ బాధ్యతను తీసుకోవాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. రాజకీయాల్లో ఓపిక అవసరమని, సమయం వచ్చినప్పుడు పదవులు అంది వస్తాయని ఆయన అన్నారు. 2016లో నా వెంట 26 మంది మాత్రమే ఉన్నారు. నా వెంట తిరగడానికి చాలామంది భయపడ్డారు. కానీ మొక్కవోని ధైర్యంతో రాజకీయ ప్రయాణం సాగించిన తనతో ఒక్కొక్కరుగా కలిసి వచ్చారని అమర్నాథ్ అన్నారు. పార్టీ పై నాయకులలో నమ్మకం ఉంటే కార్యకర్తల్లో కూడా ఉంటుందని అమర్నాథ్ అన్నారు.

ఇదిలా ఉండగా తాను అవినీతికి పాల్పడుతున్నట్లు చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రాణం పోయినా అవినీతికి పాల్పడబోనని అమర్నాథ్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కార్యకర్తలంతా కాలర్ ఎగరేసి మరీ చెప్పచ్చని అమర్నాథ్ అన్నారు. తానేదో భూ కుంభకోణానికి పాల్పడ్డానని అంటూ దాన్ని నిరూపించడానికి వచ్చిన ఒక సినిమా యాక్టర్, కేవలం నాలుగు నిమిషాలు ఇక్కడ ఉండి నిరూపించలేక పలాయనం చిత్తగించారని ఆయన అన్నారు. నోరు ఉందని ఇష్టానుసారంగా తనపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని అమర్నాథ్ హెచ్చరించారు. తనపై అవినీతి మరక పడకూడదని, ఎదుటివారి వద్ద తలదించుకోకూడదన్న భావన తనలో ఇప్పటికీ ఎప్పటికీ ఉంటుందని అమర్నాథ్ స్పష్టం చేశారు. మా తాత, తండ్రి ఇచ్చిన రాజకీయ వారసత్వాన్ని తాను కొనసాగిస్తూ వస్తున్నానని వారికి మచ్చ తెచ్చే పని చేయనని అమర్నాథ్ చెప్పారు. త్వరలోనే అనకాపల్లికి తాను మకాం మారుస్తానని అమర్నాథ్ తెలియజేశారు.

ఇదిలా ఉండగా స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా వైఎస్ఆర్సిపికి ఎనిమిది లక్షల మంది సైన్యం ఉందని, దేశంలోని మరే ఇతర పార్టీకి ఇంత బలం లేదని అమర్నాథ్ చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవస్థలో అనేక మార్పులు జరిగాయని సంక్షేమం, అభివృద్ధి పెద్ద ఎత్తున జరిగిందని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను తాము అధికారంలోకి వస్తే తొలగిస్తామని ఏ రాజకీయ పార్టీకైనా దమ్ముంటే చెప్పాలని, జగన్మోహన్ రెడ్డి పథకాలను ముట్టుకునే ధైర్యం ఎవరు చేయలేరని అమర్నాథ్ స్పష్టం చేశారు. ప్రతిపక్షాల మాటలను జనం నమ్మడం మానేశారని, జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం పైనే ప్రజలు నమ్మకం ఉంచారని ఆయన చెప్పారు. తమకు కష్టం వస్తే జగనన్న ఉన్నాడన్న ధైర్యం ప్రజల్లో ఉందని అన్నారు. జగన్ కళ్ళలో ఎప్పుడు భయం చూడలేదు. అది చాలదా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించడానికి అని అమర్నాథ్ అన్నారు. వచ్చే ఐదు నెలలు కష్టపడితే ఆ వచ్చే ఐదు ఏళ్ళు మనదే అధికారం అని అమర్నాథ్ నాయకులను, కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంతాన సాఫల్య చికిత్స వికటించి మహిళ మృతి

### బతికే ఉందంటూ 4 గంటల పాటు నాటకం



**అనంత నేరవార్తలు:** సంతానం కోసం సాఫల్య చికిత్సను ఆశ్రయించిన మహిళ చికిత్స వికటించి మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లా జొహరాపురం గ్రామానికి చెందిన మోదీన్‌బీ (32)కి అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం పీసీ ప్యాపిలికి చెందిన సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ వన్నూరుస్వామితో ఏడేళ్ల క్రితం వివాహమైంది. భర్త ప్రస్తుతం దిల్లీలో విధులు నిర్వహిస్తున్నారు. ఏడేళ్లైనా సంతానం కలగకపోవడంతో అనంతపురంలోని ఓ ఆసుపత్రి గైనకాలజిస్టును సంప్రదించారు. ఆమె ఐవీఎఫ్ ద్వారా సంతానం కలిగేలా చికిత్స చేస్తానని నమ్మబలికింది. ఈ క్రమంలో మూడు నెలలుగా చికిత్స పొందుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3:45 గంటల సమయంలో సర్జరీ కోసమని మోదీన్‌బీని ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లారు. మందు ఇవ్వగానే నిమిషాల వ్యవధిలోనే వికటించి మృతి చెందింది.

**పల్స్ ఉందని నమ్మిస్తూ :** విషయం బయట ఉన్న కుటుంబ సభ్యులకు తెలియకుండా గంటపాటు అలానే ఉంచారు. తర్వాత లోపలికి పిలిచి మూర్ఛ వచ్చిందని, సీరియస్‌గా ఉందని బెంగళూరుకు తీసుకెళ్లాలని సూచించారు. ఆక్సిజన్‌ను కృత్రిమంగా పంపింగ్ చేస్తూ పల్స్ ఉన్నట్లు నమ్మించడానికి ప్రయత్నించారు. ఇలా 4 గంటల పాటు ఏ విషయం చెప్పకుండా ఆపరేషన్ థియేటర్‌లోనే నాటకం ఆడారు. రాత్రి 7:45 గంటలకు ముందుగా పోలీసులకు సమాచారం ఇచ్చి, పోలీసులు రాగానే చనిపోయినట్లు ప్రకటించారు.

**ఆసుపత్రిలో విలపిస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులు, ఆసుపత్రిపై బంధువుల దాడి**

మృతురాలు గుత్తి మున్సిపల్ ఛైర్‌పర్సన్ వన్నూరమ్మ మేనకోడలు కావడంతో పెద్దఎత్తున బంధువులు ఆసుపత్రికి చేరుకున్నారు. ఆగ్రహంతో ఆసుపత్రిలోని ఐసీయూ గదిని ధ్వంసం చేశారు. అద్దాలు పగులగొట్టారు. ఈ ఘటనలో మృతురాలి మామ షఫీ చేతికి తీవ్రగాయాలయ్యాయి. అక్కడే ఉన్న అనస్థీషియా వైద్యుడిపై దాడికి ప్రయత్నించారు. దాడిని ముందుగానే పసిగట్టిన వైద్యురాలు లోపల దాక్కుంది. నగర సీఐలు రెడ్డెప్ప, ప్రతాప్‌రెడ్డి, శివరాముడు ఎస్సైలు సిబ్బందితో ఆసుపత్రి వద్దకు చేరుకుని ఆందోళనను శాంతింపజేశారు. ఆరోగ్యంగా ఉన్న తమ కూతురిని ఇంజక్షన్ వేసి చంపేశారని తల్లి అసాన్‌బీ రోదించింది. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిని సీజ్ చేయాలని బాధితురాలి బంధువులు డిమాండ్ చేశారు.

## సర్జరీ చేసి పొట్టలో దూది వదిలేసిన వైద్యులు

### బాలింత మృతి

**అచ్చంపేట:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ బాలింత మృతి చెందింది. దర్శన్‌గడ్డ తండాకు చెందిన గిరిజన మహిళ రోజా నిండు గర్భిణి. ఆమెకు నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఈనెల 15న అచ్చంపేట ప్రభుత్వ అస్పత్రిలో చేర్పించారు. ఆ మహిళ మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే అదే రోజున కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన వైద్యులు పొరపాటున కడుపులో దూది మర్చిపోయి కుట్లు వేశారు. అనంతరం రోజాను డిశ్చార్జి చేశారు.

వారం రోజుల తర్వాత తీవ్ర రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను మంగళవారం మరోసారి అచ్చంపేట ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు పరీక్షించి స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అక్కడి వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్‌కు తీసుకు వెళ్లాలని చెప్పారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి రోజా మృతి చెందింది. మృతదేహాన్ని బుధవారం అచ్చంపేటకు తీసుకుని వచ్చిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యులపై చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

## టంగుటూరికి జెడ్పిలో ఘన నివాళి



**విజయనగరం:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుకు జిల్లా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. టంగుటూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా జెడ్పి సిఇఓ కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ, 1940, 50 దశకాల్లో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరని పేర్కొన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీష్‌వారిని ఎదురిస్తూ, తుపాకీకి ఎదురుగా నిలిచి, ఆంధ్రకేసరి అని పేరు పొందారని చెప్పారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించి, ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదవిని అలంకరించారని కొనియాడారు. ఆయన దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండాలి



**విజయనగరం:** నేటి సమాజంపై మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయని వాటి వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత వాటి జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కల్యాణ చక్రవర్తి సూచించారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. న్యాయ పరమైన అంశాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు మెగా న్యాయ అవగాహన శిబిరాలు పెడుతున్నామని చెప్పారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవా సదన్ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన నల్సా తరహా మెగా న్యాయ అవగాహన శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగటం ద్వారా సమసమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వారి పట్ల అందరూ మానవతా దృక్పథంలో నడుచుకోవాలని, వారికి తోచిన సహాయం అందించాలని హితవు పలికారు.

ఈ క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శన కేంద్రాలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించి పరిశీలించారు. డీఆర్డీఏ జిల్లా సమాఖ్య, ఐసీడీఎస్, వ్యవసాయ, పశు సంవర్ధక, విద్యాశాఖ, ప్రభుత్వ టీబీ వైద్యశాల, సెబ్ తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఇతర న్యాయమూర్తులతో కలిసి ప్రధాన న్యాయమూర్తి సందర్శించారు. అందుబాటులో ఉంచిన వస్తువుల వినియోగం గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. పౌష్టిక విలువలతో కూడిన ఆహార పదార్థాలను పరిశీలించి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచించారు. అలాగే వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును, వైఎస్సార్ కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించారు.

**ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి పరికరాల అందజేత**

శిబిరంలో భాగంగా గురుదేవా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమకూర్చిన కృత్రిమ అవయవాలను ప్రత్యేక అవసరాలు కలిగిన పలువురికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కల్యాణ చక్రవర్తి చేతుల మీదుగా అందజేశారు. ఆయనే స్వయంగా ప్రత్యేక అవసరాల గల వారి కాళ్లకు, చేతులకు అమర్చి సహకరించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారులు, గురుదేవా ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు.

కార్యక్రమంలో ఒకటో అదనపు కోర్టు జడ్జి జి. రజనీ, ఫ్యామిలీ కోర్టు జడ్జి ఎం. మీనాదేవి, ఎస్సీ, ఎస్టీ సెల్ కోర్టు జడ్జి షేక్ సికిందర్ షా, సీనియర్ సివిల్ జడ్జి బి.హెచ్.వి. లక్ష్మీకుమారి, ఒకటో తరగతి అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ బి.రమ్య, మొబైల్ కోర్టు జడ్జి కె.ఎం. జమ్రుత్ బేగం, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ సీహెచ్. దామోదర్ రామ్మోహన్‌రావు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ జగదీష్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధులు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా కార్యాలయం సమావేశమందిరంలో బుధవారం ఆంధ్ర కేసరి చిత్రపటానికి ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు రాష్ట్రానికి, దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర కీలకం అని, తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన ఆ మహనీయుడు ప్రకాశం పంతులు (1872 ఆగష్టు 23- 1957 మే 20) సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యాడు. 1940, 50 దశకాల్లో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాడు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, పరవాడ హేమ సుందరరావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, ఆర్ఇసిఎస్ మాజీ ఛైర్మన్ చల్ల కనకరావు, పరవాడ పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు కావలి రాజు, కావలి వాసు, పర్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.

# బిచ్చగాడిగా మారిన ప్రభుత్వ మాజీ ఉద్యోగి



**జయపురం:** ఆస్తులు సంపాదించాడు.. పిల్లలను చదివించి ప్రయోజకులను చేశాడు.. ఎంత చేసినా ఏం లాభం.. కొడుకులు, కుమార్తెల నిర్లక్ష్యానికి గురయ్యాడు. వారి మధ్య జీవచ్ఛవంలా బతుకుతున్న తాను ఉన్నా లేకున్నా.. ఒకటే అనుకున్నాడు.. ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. కొన్నేళ్ల తరువాత మనసు మారి ఇంటికి వస్తే.. పిల్లలు, భార్య అంతే కటువుగా మాట్లాడారు. దాంతో జయపురం రోడ్లపైనే బిచ్చమెత్తుకుంటూ బతుకుతున్న ఒక వృద్ధుడి దీనగాథ స్థానికంగా చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే..జయపురం సమితి వ్యవసాయ కార్యాలయంలో ఉద్యోగం చేసిన లక్ష్మీకాంత్ పట్టణంలో సూర్యమహల్ సమీపంలో ఉండేవాడు. వ్యక్తిగత కారణాలతో ఉద్యోగ విరమణకు ఆరేళ్లు గడువు ఉండగానే రాజీనామా చేసి వెళ్లిపోయాడు. జయపురం, బొరిగుమ్మ, మల్కాన్‌గిరి, నవరంగపూర్‌లో నాలుగు ఇళ్లు కొనుగోలు చేసి, భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలతో కలిసి ఉండేవాడు. ఏం జరిగిందో.. మనస్తాపంతో కొన్నేళ్ల క్రితం ఇంటిని విడిచి వెళ్లిపోయాడు. ఖుర్దాలో ఓ వృద్ధాశ్రమంలో చేరాడు. ఏళ్లుగా అక్కడే ఉంటున్నాడు. ఇటీవల ఆశ్రమాన్ని పునర్మిస్తామని చెప్పి ఖాళీ చేయించడంతో అక్కడ నుంచి జయపురానికి వచ్చాడు. ఇంటికి వెళ్లగా భార్య లక్ష్మీకాంత్ చనిపోయాడని బొట్టు తీసేయడం, కుమారులు, కుమార్తెలు అతడి పట్ల కటువుగా ప్రవర్తించడంతో మరింత కుంగుబాటుకు లోనయ్యాడు. స్థానిక రాజ్‌మహల్ వద్ద ఉన్న విక్రమ్‌దేవ్ మహారాజా విగ్రహం వద్ద తలదాచుకుంటూ బిచ్చమెత్తుకుంటున్నాడు. పిల్లలను నమ్మి ఆస్తులు వారి పేరుమీద రాయొద్దంటూ వచ్చిపోయే వారికి చెబుతున్నాడు. కొందరు స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆరా తీయగా, తన గాథ చెప్పుకొన్నాడు. ఆ వీడియో వైరల్ కావడంతో మంగళవారం ఈవో సిద్ధార్థ్ లక్ష్మీకాంత్ వద్దకు వెళ్లి ఆశ్రమానికి తరలించారు. లక్ష్మీకాంత్ బాగోగులు తాము చూసుకుంటామని తెలిపారు.

# హెల్పింగ్ హాండ్స్ చందు పుట్టినరోజు వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు పి.చందు పుట్టినరోజు వేడుకలు అభిమానులు స్నేహితుల మధ్య ఘనం గా జరిగాయి..అనకాపల్లి జిల్లా వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు గవరపాలెం సత్య సాయి బాబా గుడి వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం చేశారు...ఈ కార్యక్రమంలో రోషన్ పలివేల రాము,రాయి వెంకట రమణ, ఆర్ ఆర్ కె వి శాస్త్రి, లక్ష్మణ, అర్జునపచ్చిపాల, సిరగాం జెమినీ, దుప్పితురు రాజు,తదితరులు పాల్గొన్నారు. మంచి సేవా దృక్పథంతో ఆంధ్ర రాష్ట్రం లో వెంకటేష్ అభిమానులు అందరిని ఒకే తాటి పైకి తీసుకువచ్చి అభిమానులకు అండగా ఉండేందుకు వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ సంస్థని స్థాపించి సేవా కార్యక్రమాల లో సరికొత్త ఒరవడిని తీసుకువచ్చిన చందు ని ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎస్ ఎస్ ఎస్ సంస్థ వ్యవస్థాపకుడు కొణతాల పూర్ణచంద్రరావు, తెలుగుదేశం నేత మల్ల సురేంద్ర, అభిమానులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

# మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో నా సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మూడు దశాబ్దాల నా రాజకీయ జీవితం సేవలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించి తనకు సముచిత గౌరవాన్ని కల్పించారని ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1987లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని, నా మూడు దశాబ్దాల రాజకీయ చరిత్రలో నాకు న్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. నాపై నమ్మకంతో ప్రతిష్టాత్మకమైన పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఇందుకు కృషి చేసిన మంత్రి గుడివాడ అమర్నాథ్ లకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. వారి ఆదేశాలు ప్రకారం పార్టీ విజయానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు. జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోనే సీనియర్ నేత ఆయన దిలీప్ కుమార్ నీతి నిజాయితీలతో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్నారని కొనియాడారు. పార్టీ విజయానికి ఆయన విశేష కృషి చేశారన్నారు. 2019 ఎమ్మెల్యే, ఎంపీ ల విజయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్థానిక సంస్థల విజయంలోనూ పార్టీ అభ్యర్థుల విజయానికి పనిచేశారన్నారు. ఆయన సేవలను పార్టీ, ప్రభుత్వం గుర్తించి ఈ పదవిని ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా దంతులూరి దిలీప్ కుమార్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, కసింకోట అనకాపల్లి మండల పార్టీల అధ్యక్షులు మలసాల కిషోర్, పి. గోవింద్, పార్టీ నాయకులు గొల్లవిల్లి శ్రీనివాసరావు, డాక్టర్ రామ్మూర్తి, పలకా రాము, విల్లూరి చంద్రశేఖర్, ఆడారి సూరిబాబు, అనిల్ కుమార్, ఆళ్ల నాగేశ్వరరావు, గైపూరి రాజు, సూరి శెట్టి రమణ అప్పారావు, సేవాదళ్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర కేసరి టంగుటూరి స్ఫూర్తితో దేశ సేవ చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చూపిన సాహసం, స్వాతంత్ర్య పోరాటాల స్ఫూర్తితోమన వంతుగా తగిన దేశ సేవ చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, డి.ఆర్.ఓ, జిల్లా అధికారులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.కలెక్టర్ మాట్లాడుతూ మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీష్‌వారిని ఎదురిస్తూ, తుపాకీకి ఎదురుగా నిలిచి, తన గుండె ను చూపిస్తూ నిలవడంతో ఆంధ్రకేసరి అయ్యారని చెప్పారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయాత్మక పాత్ర పోషించి, ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారని కొనియాడారు. ఆయన దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు.ముఖ్య ప్రణాళికాధికారి జి.రామారావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన లాయర్ వృత్తిని, ఆస్తిని వదులుకున్న మహా దేశ భక్తుడని ప్రకాశం పంతులు దేశభక్తిని గురించి, విద్యాభ్యాసం, స్వాతంత్రోద్యమం ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాలలో అతని పాత్రను గూర్చి వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత, ఏవో ఏ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ నాయకుల నుండి జాతీయ స్ఫూర్తిని పొందాలి



**విజయనగరం:** దేశం కోసం పోరాటం చేసిన నాయకుల నుండి స్ఫూర్తిని తీసుకొని వారు చూపిన మార్గాన్ని అనుసరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు.

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ఘనంగా జరిగింది . జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డి.ఆర్.ఓ గణపతి రావు, పలువురు జిల్లా అధికారులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీష్‌వారిని ఎదురిస్తూ, తుపాకీకి ఎదురుగా నిలిచి, తన గుండె ను చూపిస్తూ దమ్ముంటే కాల్చండి అని నిలిచి, ఆంధ్రకేసరి అని పేరు పొందారని చెప్పారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించి, ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదవిని అలంకరించారని కొనియాడారు. ఆయన దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు.

తాను ప్రకాశం జిల్లాలో సంయుక్త కలెక్టర్ గా పని చేసిన కాలం లో ప్రకాశం పంతులు గారి గృహాన్ని సందర్శించి, వారి గృహాన్ని మ్యూజియం గా మార్చాలని ప్రతిపాదనలు పంపడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం పనులు కూడా జరుగుతున్నాయని అందుకు సంతృప్తి గా ఉందని అన్నారు.

డి.ఆర్.ఓ గణపతి రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన లాయర్ వృత్తిని, ఆస్తి ని వదులుకున్న మహా దేశ భక్తుడని పేర్కొన్నారు. దేశం కోసం జీవించాలి అనే భావాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది రాక పోక ఎప్పుడో?

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో కోమిర సచివాలయ సిబ్బంది పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో ఎవరికీ తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. కవగుంట గ్రామపంచాయతీ ప్రజలు సచివాలయానికి వచ్చి పనులు చేపించుకోవాలంటే సుమారు కిలోమీటర్ నర నడచి రావాల్సి ఉంది. వచ్చిన అక్కడ సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో పలుమార్లు సచివాలయం చుట్టూ తిరగవలసిన దుస్థితి ఏర్పడింది. డిజిటల్ అసిస్టెంట్ తీరు మరీ దారుణంగా ఏర్పడింది .సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి తద్వారా గ్రామ ప్రజలందరికీ అన్ని రకాల సంక్షేమ అభివృద్ధి పథకాలు వారి ద్వారా అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయినప్పటికీ కొమర సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ వాలంటీర్స్, సర్పంచ్ తో ప్రమేయం లేకుండా ఆయన ఇష్టాను ఇష్టారాజ్యంగా పనులు చేయడం పట్ల వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి అప్లికేషన్ మీద మీద వాలంటీరు సంతకం తో పని చేయాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా నోచుకోకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. సచివాలయాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి మీకు ఉద్యోగాలు ఇచ్చింది ప్రజలకు సేవ చేయడానికా! లేదా రాజకీయాలు చేయడానికా! అని ఆయన ప్రశ్నించారు. సచివాలయం ఏర్పడి సుమారు నాలుగు ఏళ్లు గడుస్తున్నప్పటికీ కవగుంట గ్రామానికి సచివాలయ సిబ్బంది ఏ ఒక్కరు కూడా ఎన్నడు ఏ సమావేశానికి ,ఏ పని నిమిత్తం రావటం లేదన్నారు.

ప్రజలను సచివాలయానికి రప్పించుకొని వారిని ఇబ్బంది పాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి తీరు మార్చుకోకపోతే ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయక తప్పదు అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను అగౌరవపరిస్తూ సచివాలయ సిబ్బంది పనిచేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం. చేస్తున్నారు ప్రజల వద్దకు సేవలు అందాలన్న ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటువంటి వ్యవస్థలను తీసుకోవస్తే వాటికి తూట్లు పొడిచే విధంగా సచివాలయ సిబ్బంది పనిచేయడం చాలా దురదృష్టకరమన్నారు. కవగుంట పంచాయతీ ముఖం గత నాలుగేళ్ల నుంచి కూడా చూపించకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. తమ అనుమతి , తమకు సమాచారం లేకుండా గాని నా పంచాయతీకి సంబంధించి ఎటువంటి పనిని చేపట్టిన సరే ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించేది లేదని హెచ్చరించారు. ఈ విషయమై ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆమె తెలిపారు.

# స్వమిత్వ పై జిల్లా స్థాయి టిఓటి ల శిక్షణా కార్యక్రమం ప్రారంభం



**విజయనగరం:** విజయనగరంలోని జిల్లా ప్రజా పరిషత్తు ప్రాంగణం లోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో బుధవారం విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాలకు "స్వమిత్వ పై రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షకులకు శిక్షణా(టిఓటి) కార్యక్రమం" నిర్వహించదమియనది. జిల్లా ప్రజా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణాధికారి శ్రీ కె.రాజ్ కుమార్ గారు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీ ఎల్‌ఎన్‌వి శ్రీధర్ రాజా గారు జ్యోతి ప్రజ్వలన చేసి ఈశిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణాధికారి శ్రీ కె.రాజ్ కుమార్ గారు మాట్లాడుతూ స్వమిత్వ పథకం అనేది కేద్ర ప్రభుత్వ పాతకమన్నారు. పంచాయతీరాజ్, రెవెన్యూ, సర్వే ఆఫ్ ఇండియాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆస్తులకు సమగ్ర సర్వే చేపట్టడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ స్వమిత్వ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని నివాస యోగ్యమైన స్థలాలను, ఇతర ప్రభుత్వ పంచాయతీ ఆస్తులు, ప్రజల ఆస్తులను ఆస్తులను డ్రోన్ ద్వారా సర్వే చేపట్టి ప్రజలకు సమీకృత ప్రోపర్టీ సర్టిఫికెట్లను జారీ చేస్తారన్నారు. టిఓటి లుగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్‌డి లు కార్యక్రమం పై అవగాహన పెంపొందించుకొని గ్రామాలలో ఈకార్యక్రమాన్ని సమర్ధవంతంగా చేపట్టాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీ ఎల్‌ఎన్‌వి శ్రీధర్ రాజా గారు మాట్లాడుతూ ఈకార్యక్రమం ద్వారా పంచాయతీ ఆస్తులు, ప్రజల ఆస్తులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం పై శిక్షణ పొందిన టిఓటి లు విషయ పరిజ్ఞానం పెంపొందించుకొని, క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేయడం ద్వారా స్వమిత్వ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా చేపట్టడానికి అవకాశం కలుగుతుం దన్నారు. ఈ సందర్భంగా మాస్టరు ట్రైనర్లు స్వమిత్వ పై పలు శిక్షణాంశాలను టిఓటి లకు అవగాహన కల్పించారు

# ప్రాధాన్యత భవనాలు త్వరగా పూర్తి చేయండి

## పూర్తయిన పనులకు బిల్లులు అప్ లోడ్ చేయండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నిర్మాణం వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి నిర్వహించిన హైబ్రిడ్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. సకాలంలో అప్ లోడ్ చేయని వారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే చెప్తున్నప్పటికీ స్పందించకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. రానున్న రెండు రోజుల్లో పెండింగ్ బిల్లులు అప్ లోడ్ చేసి నిర్ధారణ ఇవ్వాలని ఆదేశించారు.

అడ్వాన్సులు తీసుకుని పనులు చేపట్టని వారిని గుర్తించి అడ్వాన్సులు రికవరీ చేయాలని, కొత్త కాంట్రాక్టర్లను గుర్తించి వారికి పనులు అప్పగించాలని ఆదేశించారు. డుంబ్రిగూడ, అనంతగిరి మండలాల్లో కాంట్రాక్టర్లు దొరకడం లేదంటున్నారు. కానీ అక్కడ ప్రాధాన్యత పనులు కాకుండా ప్రాధాన్యత లేని పనులు చేయడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ ను విచారణ జరిపించాలని ఆదేశించారు. వారు ప్రాధాన్యత భవనాలకు ప్రాధాన్యత ఇచ్చి పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పిఓను ఆదేశించారు. పాడేరు నియోజకవర్గంలో కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ అరుకు నియోజకవర్గ పరిధిలో పురోగతి సాధించాల్సి ఉందని సూచించారు. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో గల ప్రాధాన్యత భవనాలు నిర్మాణం వేగవంతం చేయాలని, ఐటీడీఏ పీవో పర్యవేక్షించాలనీ సూచించారు.

డుంబ్రిగుడ, పెదబయలు కాంట్రాక్టర్లు అశోక్, సుబ్బారెడ్డి లు పది రోజులలో పనులు ప్రారంభించకపోతే తదుపరి రెండు సంవత్సరాలు వారిద్దరినీ బ్లాక్ లిస్టులు పెట్టడానికి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా సంబంధిత డి.ఇ.ఇ కి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఈ మూడు ఫైళ్ళను వెంటనే సర్క్యులేట్ చేయాలని పిఆర్ఐ డి.ఇ.ఇ కొండయ్య పడాల్ ను ఆదేశించారు.

ఈ హైబ్రిడ్ సమావేశంలో ప్రధాన కేంద్రం నుండి కలెక్టర్ తో పాటు పంచాయతీ రాజ్ ఇఇ లావణ్య కుమార్, డిఇఇలు, ఎఇలు తదితరులు, మండలాల నుండి పాడేరు, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు వి. అభిషేక్, సూరజ్ గనోరే, ఎంపిడిఓలు, డిఇఇలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్వతంత్ర సమరయోధుడు రాజనీతిజ్ఞులు , ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 151 జయంతిని పురస్కరించుకొని బుధవారం ఉదయం కసింకోట మండలం పరవాడపాలెంలో ఉగ్గిని గంగు నాయుడు సేవా సమితి ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంస్థ అధ్యక్షులు ఉగ్గిని రమణమూర్తి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు భారతదేశానికి చెందిన న్యాయవాది, జాతీయవాది, రాజకీయ నాయకుడు, సంఘసంస్కర్త, బ్రిటిష్ పాలనలో మద్రాస్ ప్రెసిడెన్సికి ముఖ్యమంత్రిగా పని చేశారని అన్నారు.అలాగే ఆంధ్ర రాష్ట్రం మద్రాసు నుండి విడిపోయాక ఆంధ్ర రాష్ట్రానికి మొదట ముఖ్యమంత్రిగా పనిచేశారని రమణమూర్తి కొనియాడారు. ఆ మహనీయుని ఆశయ సాధన కోసం యువతరం పనిచేసే సమాజసేవలో ముందుండాలని రమణమూర్తి యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల నూక నాయుడు కర్రీ దుర్గా నాయుడు మొల్లి రమణ, ఉగ్గిని నాయుడు బాబు ,గొంతిన రాజు, పందిరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని కళాశాల స్థాయి విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.ఈశ్వర్రావు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మోటార్ వెహికల్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. 4 చక్రాల వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వేసుకోవాలన్నారు.18 సంవత్సరాల లోపు వయస్సు గల విద్యార్థిని విద్యార్థులు మోటార్ సైకిల్ నడపరాదని, అలా నడిపే వారితో పాటుగా వారి తల్లిదండ్రులపై కూడా క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. మోటార్ సైకిల్ నడుపుతూ సెల్ ఫోన్ లో మాట్లాడకూడదని దాని వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆల్కాహాల్, గుట్కా తదితర డ్రగ్స్ వాడి ఆ మత్తులో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. కళాశాల నుండి ఇంటికి, ఇంటి నుండి కళాశాలకు వచ్చే సమయాల్లో రోడ్డు నియమాలు పాటించాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు సురక్షితంగా ఉంటూ సమాజంలోని వారిని కూడా సురక్షితంగా ఉంచేలా అందరికీ తెలియజేయాలని ఉద్బోదించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలాభివృద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులు కృషి చేయాలి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం నాడు ఎంపీపీ బోదెపు గోవింద్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్, ఉపాధిహామీ,వైద్య ఆరోగ్య శాఖ,ఆర్ అండ్ బి శాఖాధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించిన అనంతరం గ్రామ సర్పంచ్ లు,ఎంపిటిసిలు తమ గ్రామాలకి సంబంధించి వివిధ సమస్యలను సంభందిత శాఖాధికారులకు తెలియజేసి సత్వరమే పరిష్కరించాలని కోరారు.అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యా విధానం, విద్యుత్ సమస్యలపై ఏకరువు పెట్టారు.ప్రతీ సబ్జెక్ట్ కి టీచర్ పాఠశాలలో ఉండేటట్టు చూడాలన్నారు.అనంతరం ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ మండలాభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంభందించిన వివిధ సమస్యలను సర్పంచ్ ల ద్వారా అధికారులు తెలుసుక్కున్నందున తక్షణమే వాటిని పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని వారికి సర్పంచ్ లు సహకరించాలని కోరారు.ఆగస్టు 15వ్ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డు అందుకున్న యలమంచిలి పట్టణ ఎస్సై కె.పాపినాయుడు ను, అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి రాజన్న దొర, కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలను అందుకున్న పట్టణానికి చెందిన ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ వీరయ్యను, ఎంపిపి బోదెపు గోవింద్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాశీల్దార్ రాణిఅమ్మాజీ, ఎంపిడిఓ బి.అప్పలనాయుడు, ,వైస్ ఎంపిపి రాజాన శేషు, శిలపరశెట్టి ఉమ, ఎంపీటీసీలు,సర్పంచ్ లు,వివిధ విభాగాల గ్రామ, మండల స్థాయి అధికారులు సూపర్ సర్పంచ్ లు , తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ నమోదుపై పలు సూచనలు చేసిన డి ఎ ఓ మోహన్ రావు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండలంలో బుధవారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావు పర్యటించి ఈ పంట నమోదు ప్రక్రియ ను క్షేత్ర పర్యటన చేసి సిబ్బందికి సలహాలు సూచనలిచ్చారు.తదుపరి యలమంచిలి వ్యవసాయ శాఖ కార్యాలయంలో నాలుగు మండలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ అధికారులుకు, గ్రామ వ్యవసాయ సహాయకులుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేస్తున్న అన్ని రకాల పంటలను ఈ కర్షక్ యాప్ లో తప్పని సరిగా నమోదు చేయ్యాలని, పిఎమ్ కిసాన్ లో పెండింగ్ లో ఉన్న రైతులకు ఈ కేవైసి చెయ్యాలని సూచించారు. డివిజన్ లో గల అన్ని ఆర్బికేలలో రైతులకు కావాల్సిన ఎరువులను ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారులు సుమంత,రవి ప్రకాష్, సౌజన్య, శంకర్, గోవిందు, ఎ ఈ ఓ. లు,వి ఎ ఎలు,వి హెచ్ ఎ లు పాల్గొన్నారు.



స్టీల్, కోల్ అండ్ మైన్స్ స్టాండింగ్ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు కర్ణాటక రాష్ట్ర లో కూర్గ్ ప్రాంతంలో జరుగుతున్న సమావేశంలో కమిటీ చైర్మన్ రాకేష్ , సహచర సభ్యుల తో కలసి పాల్గొన్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతి **అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

# 27వ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చిన ఎఫ్. ఆర్. ఎస్ యాప్ లు తీసివేయాలని, దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని డిమాండు చేశారు.

ఈ నెల 27న విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ పిలుపునిచ్చారు. ఏపీ అంగన్వాడీ వర్కర్ హెల్పర్స్ అసోసియేషన్, ఏపీ ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఏఐటీయూసీ, ఏ ఐ ఎఫ్ టి యు సంయుక్త అనుబంధ సంఘాల అధ్వర్యంలో స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ పన్నులు భారంగా పరిణమించాయన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారం వేస్తుందన్నారు. అంగన్వాడీ వర్కర్లకు గౌరవ వేతనం, పీఎఫ్ పెంచలేదని అన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న టీచర్లు, హైల్పర్లకుపనిభారం పెరిగిందన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక ఎఫ్ ఆర్ ఎస్ యాప్ లు ప్రవేశపెట్టారని, దీని వలన ఉద్యోగులు అవస్థలు పడుతున్నారన్నారు. అంతర్జాల సౌకర్యం, స్మార్ట్ ఫోనులు లేక ఇబ్బంది పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఐసీడీఎస్ లక్షా ఏనిమిది వేల మంది. కార్మికులకు కనీస వేతనం కింద రూ.26,000 ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ 27న అంగన్వాడి సంఘాల రాష్ట్ర సదస్సు విజయవాడలోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో జరుగనున్నదని తెలిపారు. ఈ సదస్సుకు కేంద్ర కార్మిక సంఘాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఏఐఎఫ్ టు యు నాయకులు చెక్క రాంబాబు మాట్లాడుతూ, 1975 అక్టోబర్ 2న స్థాపించిన అంగన్వాడీ సేవలు 43 ఏళ్ల నుంచి కొనసాగుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయట్లేరన్నారు. తెలంగాణ ప్రభుత్వం వర్కర్ కు వేతనంగా రూ.12,650 ఇస్తుంటే, ఏపీలో రూ.11,500 ఇవ్వడం అన్యాయమన్నారు. ఏఐటీయూసీ నాయకులు వాయిబోయిన. శేఖర్ పాల్గొన్నారు.

# "ఆంధ్ర కేసరి" టంగుటూరి కి ఘన నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా బుధవారం విశాఖ సెంట్రల్ పార్క్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, న్యాయ నిపుణుడు, రాజకీయవేత్త అయిన టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు పుడమి ఉన్నంతవరకు జనులు గుర్తించుకుంటారని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, మద్రాస్ లో సైమాన్ కమిషనర్ కు వ్యతిరేక ప్రదర్శనలో తుపాకుకు ఎదురెళ్లి తన గుండెలను చూపి "ఆంధ్ర కేసరి" అని పేరు పొందారున్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. ఆయన 1872 ఆగస్టు 23న ఒంగోలు జిల్లా వినోదరాయుపాలెంలో జన్మించారని తెలిపారు. టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు మరువలేనవని ప్రతి తెలుగు వారు ఆయనను గుర్తుంచుకుంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, జివిఎంసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగం తప్పనిసరి చేయాలి: జేడీ లక్ష్మీనారాయణ



ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనివారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరబోతున్నట్లు సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ తెలిపారు. రాజకీయ పార్టీలు, నాయకులు తమ తమ వ్యక్తిగత అజెండాతోనే పోటీచేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని ఓ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ప్రతి ఎన్నికల్లో 95 నుంచి 99 శాతం వరకు ఓటు హక్కు వినియోగమైతేనే రాజకీయంగా మార్పు సాధ్యపడుతుం దన్నారు. ఎన్నికలకు ముందు ప్రీ పోల్ సర్వేలు ప్రకటించకుండా ఉండటమ నేది చాలా ముఖ్యమన్నారు. ఓటు హక్కు వినియోగం తప్పనిసరి చేయాల న్నారు. రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా తాను పోటీకి దిగనున్నట్లు వెల్లడించారు. సమాజం కోసం పనిచేయాలనుకునేవారే రాజకీయాల్లోకి రావాలని, ప్రజల్లో చైతన్యం వస్తే మార్పు రేపే వస్తుందన్నారు.

ఓటు హక్కును వినియోగించుకొని రాజులవుతారా? లేదంటే విక్రయించుకొని బానిసలవుతారా? అన్న డాక్టర్ అంబేద్కర్ కామెంట్స్ ను జేడీ మరోసారి గుర్తుచేశారు. పార్టీలను, మతాలను, కులాలను కుండా పోటీకి దిగిన వ్యక్తులను బట్టి ఓటె య్యాలన్నారు. ప్రజాస్వామ్యంలో అన్నింటికంటే ముఖ్యమైంది రాజ్యాంగం అన్నారు.

రానున్న ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తానని చెప్పడం ఆసక్తికరంగా మారింది. ఆయన 2019 ఎన్నికల్లో విశాఖపట్నం లోక్ సభ నుంచి జనసేన తరపున పోటీపడి ఓటమిపాలయ్యారు. తర్వాత జనసేనకు గుడ్ బై చెప్పారు. సొంతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గతంలో చెప్పడం మాత్రం.. విశాఖ నుంచి పోటీచేస్తానన్నారు. ఇప్పుడు మాత్రం ఎక్కడ పోటీచేసేది స్పష్టత ఇవ్వలేదు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఎంఎస్ఎంఈల క్లైములను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున సూచించారు. శుక్రవారం ఉదయం ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడినది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంఎస్ఎంఈల క్లైములను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కారం చూపేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామివేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో పోర్టల్కు 70 దరఖాస్తులు రాగా 33 దరఖాస్తులను ఆమోదించామన్నారు. ఇండస్ట్రియల్ డెవలెప్మెంట్ పాలసీ 2015-20 మరియు 2020-23 క్రింద 9 క్లైయిములకు గాను రూ.58,69,702/- ప్రోత్సాహం మంజూరు చేయడమైన దన్నారు. నిర్ణీత సమయంలో పరిశ్రమలు స్థాపించలేని ఎస్సి, ఎస్టి యూనిట్ల వారికి జి.ఓ ఎమ్ఎస్ 7 ప్రకారం భూమి కేటాయింపు చర్యలను వేగవంతం చేయాలని పరిశ్రమలు జోనల్ మేనేజర్ కు తెలిపారు.

ఆటోనగర్ లో 55 పరిశ్రమలకు మంచినీటి సరఫరా జరిగినదని, మిగిలిన 70 మందికి కూడా త్వరగా అందించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆటో నగర్ లో ప్రతిరోజు గార్బేజ్ రవాణా కు సంబంధించి సమస్యను ఐలా సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ గార్బేజ్ కలెక్షన్ పనులు అవసరమైన చార్జీలతో జీవీఎంసీ నిర్వహించాలని అన్నారు . ఆటోనగర్ లో ROB నిర్మాణానికి ఫైనాన్స్ డిపార్ట్మెంటు క్లియరెన్సు ఇవ్వటం జరిగిందని, రూ.27.10 కోట్లు మంజూరు జరిగినట్లు తెలిపారు. ఈ నెల చివరకు టెండర్ పనులు తుది దశకు చేరుకుంటాయని పేర్కొన్నారు. PMEGP పథకం క్రింద పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి ఋణాలు అందించి బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని కోరారు. విశాఖపట్నం ఆటోనగర్ స్మాల్ స్కేల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సి.హెచ్.గణపతి, ఏపీఐఐసీ డిప్యూటి జెడ్ఎం త్రినాథ్ ఐలా కమీషనర్ సూర్యనారాయణ,, వాస్వా (VASWA) ప్రెసిడెంట్ పాండు రంగ ప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్ వి.శ్రీనివాసరావు , సెక్రటరీ పి వి రామ ప్రసాద్ , ఏపీ ట్రాన్స్కో, జీవీఎంసీ, వ్యవసాయ, మత్స్య శాఖ, అగ్ని మాపక, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , పరిశ్రమల అసోసియేషన్ సభ్యులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

